Estd. 1930. R.No.M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.

సంపుటం 14 సంచిక 44 | శుక్రవారం 29—10—43 నెల్లూరు. | వెల 0—1—6.

## ప్రచ్ఛన్నవేషంలో వైస్రాయ్ వేవెల్ పర్యటన!

### ఆహార సమస్యా పరిష్కారం విషయంలో కేంద్ర ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందా?

వైస్రాయి పదవి స్వీకరించి వారం రోజులైనా కాలేదు. వేవెల్ ప్రచ్ఛన్న వేషంలో, బెంగాల్ క్షామపరిస్థితులను స్వయంగా పరిశీలించాడు కొన్ని ప్రాంతాలలో. ఇట్లుగాక, ముందు కార్యక్రమం ప్రకటించి, పర్యటన ప్రారంభిస్తే, పరిస్థితులు మరోవిధంగానే వినిపించి తీరుతాయి వైస్రాయికి ఆలోచన కష్టతరం ప్రకటించబడగించే. పరిస్థితులలో విషమించుతున్నాయని వేవెల్ ఈ పరికి అర్థంచేసుకొన్నట్లు భావించవచ్చు. అట్టిదో ఆహార సమస్యాపరిష్కారముకు కేంద్ర ప్రభుత్వం చురుకైన చర్యలకు గడంగునా? అనే విషయమై పలువురు ఆశాజనకంగా పల్కుతున్నారు.

# రెండవ రంగం అంటే హిట్లర్ కు హడల్!

* రష్యా, ఇటలీలలో జర్మనుల పరుగులు
* యుద్ధపరిశ్రమలన్నీ హిట్లర్ పట్టు తప్పిపోతున్నాయి
* రెండవ రంగం విషయమై మాస్కోలో మంతనాలు
* ఇంగ్లీష్ ఛానల్‌లో జర్మన్ యూ - బోట్లకు పరాభవం

రష్యాలో డ్నీపర్‌మలుపు రంగంలో నూ, క్రిమియా రంగంలోనూ, జర్మన్ సైన్యాలను నొక్కివెయ్యటానికి రష్యా సైన్యాలు, మూడుదండయాత్రలు సాగించు చున్నవి.

డ్నీపర్ రంగంలో జర్మన్ రక్షణ స్థానాలలో కీలకమైన డ్నీప్రో పెట్రోవాస్క్ నగరమును రష్యనులు చేజిక్కించుకొని, నైఋతి దిక్కుగా పురోగమిస్తూ, క్రివోయ్‌రోగ్‌నగరముకు కనుచూపుమేరలో వున్నారు. డ్నీప్రోపెట్రోవస్కు, దానికి దక్షిణంగావున్న జపొరోజ్ నగరాల పతనంవల్ల, దక్షిణరష్యా రంగమంతటా జర్మన్ శ్రేణి ఛిన్నాభిన్నమయిందని జర్మన్ రేడియో యే విలపించుతూన్నది.

క్రిమియాకు స్టాలిన్‌గ్రాడ్‌యనదగు మెలిటొపోల్‌గూడ రష్యనుల చేజిక్కింది. ఇక్కడనుంచి, పశ్చిమంగా 11 మైళ్లు పురోగమించి రష్యన్ సైన్యాలు క్రిమియాకువెళ్లె రైలుమార్గంగూడ దాటి ముందుకు పోయినాయి. ఈ సైన్యాల లక్ష్యం నికొలయేవ్, ఇటు నికొలయేవ్, అటు క్రివోయ్‌రోగ్‌ల పతనం లేటో, మాటో అని జర్మనులు భయమందుచున్నారు. ఈ నగరాల పతనం, జర్మనులకు ఆర్థికంగా యెంతో నష్టదాయకం. జర్మనులు ఈ నగరాలలో, గత రెండు సంవత్సరాలకాలంలో లక్షల కొలది డాలర్లు వ్యయంచేసి, ఇనుము, ఉక్కు పరిశ్రమలను పునఃస్థాపితం చేశారు.

అటు మిత్ర విమాన దాడులమూలంగా రూర్ పరిశ్రమలు నాశనమై పోతున్నాయి. ఇక యీ రెండు నగరాలుగూడ చెయ్యి జారిపోతే జర్మన్ యుద్ధపరిశ్రమలకు గొడ్డలిపెట్టుగాక పోదు.

డ్నీపర్ పెట్రోవస్క్ నగరంకు ఉత్తరంగా, క్రెమెన్‌ఛెంగ్‌గూడ రష్యనులు చేజిక్కించుకొన్నారు. ఈవిధంగా అన్ని రంగాలలోనూ రష్యా సైన్యాలకు అశేష విజయాలు చేకూరుతూన్నాయి.

## ఇటలీ రంగం

ఫొగ్గియో—రోమ్ రస్తా మీద వున్న లోయి యానోపట్టణాన్ని, దీనికి ఉత్తరంగా అనతి దూరంలోవున్న స్పినెట్ పట్టణాన్ని బ్రిటిష్ ఎష్టమ సైన్యం పట్టుకుంది. ఇవిగాక మరి యేదు పట్టణాలుగూడ మిత్ర సైన్యాల హస్తగతమయినాయి. నైసర్గికంగా అంతరాయాలువున్నా, వాటన్నింటినీ దాటి, మిత్ర సైన్యాలు యీ విజయాలను సాధించాయి.

వోల్టర్నో నది యెగువ లోయలోపురోగమనం సాగిస్తున్న పంచమ సైన్యం జర్మన్ అధీనంలోవున్న వెనాఫ్రో పట్టణముకు 12 మైళ్ల దూరంలోనే వుంది.

అమెరికన్ సేనలు స్పరనైస్ దాటి ఆరు మైళ్లు పురోగమనంచేసి, రోముకువెళ్లె ముఖ్యమైన రాష్ట్రపథ మట్టడి సాగిస్తున్నవి.

ఎంతప్రయో. ప్రయాసనైనా గరే నరకుచేయక నిలచి పోరాడవలసిందంటూ మార్షల్ కెస్సెల్‌రింగ్‌కు హిట్లర్ ఉత్తరువులు వచ్చినాయని, ఐనప్పటికీ తిరోగమించక తప్పటంలేదని తెలుస్తూంది. తిరోగమనం చేయటంలోగూడ ఊపిరాడకుండా, మిత్రసైన్యాలు వెన్నంటి తరుముతున్నాయి. రెండు రోజులుగా జర్మన్ ప్రతిఘటన, ఇటలీ రంగమందంతగా కనిపించటంలేదు.

జర్మన్‌సైన్యాలు ముందుగా యేర్పరచుకున్న రక్షణస్థానాలలోకితిరోగమనం చేస్తున్నారు. అక్కడ వారు నిలచి పోరాడుతారనుకుంటారు. ఈ కొత్త రక్షణశ్రేణి పశ్చిమతీరానలోని మోండ్రగోన్‌నుండి, వెనాఫ్రో మీదుగా తూర్పుతీరాన వాస్టోవరకు ఏర్పడివుంది.

మిత్రసైన్యాలు వెనాఫ్రోకు కేవలం 12 మైళ్ళ దూరంలోనే వున్నందున ఈ రక్షణశ్రేణిలోగూడ గండిపడగలదనే సూచనలే కనిపిస్తున్నాయి.

ఈవిధంగా ఇటుఇటలీలోగూడ పరాజయ పరంపరలే హిట్లర్‌ను పరివేష్టించినాయి.

## రెండవ రంగం

ఇట్టి సమయంలో మాస్కోలో మిత్రత్రయ విదేశాంగమంత్రుల సమావేశం జరుగుతూండటం ముదావహం. ఆ సమావేశం బెర్నార్డ్‌షా భావించినట్లు కేవలం "పార్టీ" గా పరిణమించక, త్వరలో యుద్ధాన్ని ముగించుటకు అనువగు కార్యకలాపాన్ని నిర్ణయించవచ్చు.

ఈ సమావేశంలో యెన్నెన్నో సమస్యల పై చర్చలు జరుగుతూ వుండవచ్చు. ఎన్ని జరిగినా, ఏమి జరిగినా, వెన్వెంటనే రెండవరంగం ఏర్పరచే విషయమై నిర్ణయం జరిగిననాడే అందరూ సంతసించగలరు.

రెండవరంగంభీతి హిట్లర్‌కు దానా వుంది. పశ్చిమ యూరప్‌లోకి సైన్యాలు దింపాలంటే నౌకాబలం ప్రాధాన్యత, ప్రావీణ్యత వుండాలి. ఆ విషయంలో బ్రిటన్ అందెవేసిన చెయ్యి. ఐనప్పటికీ, తన నౌకాశక్తిని ఒకసారి ప్రదర్శించి, మిత్రనాయకుల—ముఖ్యంగా చర్చిల్—హృదయంలో భీతిని పుట్టించాలని హిట్లర్ తలంపు. అపుడేపో లోనే, బ్రిటిష్‌తీరాన సమీపంలో, మిత్రకాన్వాయి దళంపైకి 30 యూ బోట్లు (సబ్‌మెరైన్సు) తో దాడి జరిపించి వుండవచ్చు. కానీ ఫలితం యేదురైంది. నౌకా యుద్ధంలో జర్మన్ యూబోట్లు వెన్నుజూపాయి.

అయుధ నౌకా బలాలలోను, సైనిక బలంలోను, వైమానిక ఉత్పత్తి విషయంలోనూ, తెంపులోనుగూడ మిత్రబలం జర్మనీ బలముకు మించివుంది. ఇక రెండవ రంగం యేర్పరచటమేతడవు, సత్వర హిట్లర్ పతనము తథ్యం.

చైనా, నైఋతి పసిఫిక్ రంగాలలో చెప్పదగ్గ విశేషాలులేవు. ఇటు ఈ వారంలో కాక్స్ బజార్‌పైకి జపాన్ విమానాలు వచ్చాయి.

# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

## కట్టెల కఱవు

గీ॥ మనుమసిద్ధి వెనుక, మనతిక్కనకు వెనుక
హరిహరాదిదేవ, పడుల వెనక
వంట సగకు కరవు, వంటయే యెరుగము
విశ్వదాభిరామ, వినరవేమ.

ధాతుకరవప్పుడు, డొక్కలకరవప్పుడు, తింటికి దాదెవద్దరుగాని బాయిలోకి కట్టెల కెప్పుడు నెల్లూరు పుట్టినతర్వాత యింతపెద్ద విపత్తు వచ్చి ఎరుగదు.

ఇప్పటికి పదిహేనురోజులుగా టవును కట్టెలదారులోఏమి ఒడికినా ఒడికి పోతున్నది. టవునులో గుండు 1-కి 0-7-0 లకుపైన అమ్మకూడదని శాసించారు. అకారణంగాకట్టెలబొడ్లవారి శ్రద్ధతగ్గిపోయింది. కట్టెలంతాదాహూరుచాలూకానుంచిరావలసివుంది. కావలసినంతకట్టె కొట్టిపెట్టివుంది అడవుల్లో, కాని కండ్లేడు దాటనివ్వడంలేదు. రోడ్లు అధ్వాన్నంగా వున్నవి. టవునులో కట్టెలధర నిర్ణయమైనందున హెచ్చుధరలు లభించవని దాముగబండ్లవాండ్లు వానల్లోనైనా సాహసంతో బండ్లుగట్టడంలేదు. బండ్లవాండ్లకు వ్యవసాయ అదునుగూడ వచ్చింది. ఈ కారణాలతోకట్టెలకరవుహెచ్చింది. టవునులోకట్టెలధర నిర్ణయం లేకపోతే కట్టెల కఱవు తగ్గియుండవచ్చునుగాని, ధరమాత్రం పేదలెక్కుకి అందుబాటులో లేకుండా దాలాహెచ్చిపొయ్యేది. ఒక్కమాటుధర హెచ్చిందంటే యిక ఏవిధంగానూ తగ్గదు. అనే టెంగాలులో నిత్యావసరధరలు ఏర్పడ్డ పెద్దచిక్కు.

నిన్నా మొన్నా దినానికి ఏ 15బండ్లకట్టో వచ్చింది. టవునులో సుమారు 10 వేల కుటుంబాలకుకట్టె సప్లై కావలసివుంది. ఈ 15 బండ్ల కట్టె ఒక కుటుంబానికి ¼ గుండు చొప్పున యిచ్చినా 2500 కుటుంబాలకు వస్తుంది. అంటే 4వ వంతు జనాభాకు వస్తుంది. కాని అదైనా దామాషాప్రకారం అందడంలేదు. బొడ్డికి బండి రావడంతోనే పొరుగుపొరుగు దేవుల వారు కట్టుకుపోతున్నారు. ఈ 15 రోజులుగా ఒక్క కట్టెపుల్లాగూడా అందనివాండ్లు అల్లాడుతున్నారు. తహశీల్‌దారుగారు కట్టెలధర నిర్ణయించి బొడ్లు దామాషాప్రకారం బండ్లను పంపుతున్నారేగాని బొడ్లలోనుండికుటుంబాలకుదామాషాప్రకారంలేదు. అన్ని బొడ్లకుగూడ సక్రమంగా కట్టె అందడంలేదు. దాకలవీధి డిపోకు ఒక బండిగూడ యివ్వలేదట. కొన్ని ప్రాంతాలకు హెచ్చు ముడుతున్నదని గోల. సంతపేట ప్రాంతం ఏ బొడ్డివారోగాని గుండు 1-కి ఒకరూపాయవరకు దొంగతనంగాఅమ్ముతున్నారట. అట్టి బొడ్లవారికి సప్లయి యివ్వకూడదు.

ఏదిఏట్లున్నా కట్టెలకరవుతగ్గడంలేదు. హోటళ్లు, హాస్టళ్ళు, వాళ్లగోల మరోప్రక్కవుంది. తహశీల్‌దారన్నట్లు హోటళ్లకంటే కుటుంబాల విషయమే ముందు ఆలోచించవలసివుంది. ఈ కట్టెల ఆర్డర్లు వర్షానికిముందునుంచే ప్రారంభమైంది. కాని అప్పట్లో తహశీల్‌దారుగారు తగు జాగ్రత్త పుచ్చుకోనందున నేను మరింత తీవ్రమై హార్చున్నది.

మా సంగతి ఏమిటంటే? పడ, అరండాకంప్రాంతాలనుండి లారీలకట్టెయున్నా, సింగరాయకొండ వగైరా స్టేషన్లనుండి అడివికట్టెయున్నా రతీడమే రైళ్లద్వారా తెప్పించవచ్చునున్నా, టవునులోవుండే బండ్లన్నిటినీ లారీలనుగూడా రిక్విజిషన్‌మూలంగా తీసుకొని కట్టెవున్న ప్రదేశాలనుండి ఒకమాటు పుష్కలంగా తెప్పిస్తే యీ కరువుకు అవకాశం లేకుండా చేయవచ్చును. గవర్నమెంటుడిపోలద్వారా అమ్మించడంగూడ అవసరమేమో?

ఈ విషయాల్లో తనమనలేకుండా నిష్పక్షపాతంగా చురుకుగా ప్రవర్తించగల వ్యక్తి మన్నార్‌రావు నాయుడుకంటె మరొకరులేరు. అదృష్టం లేదేగాని, నూరుమంది మాధవరావు నాయుడులకంటే ఒక్క మన్నార్‌రావునాయుడు మేలుగదా! యీ దినాల్లో ఇంత స్థిరచిత్తంగా, నిష్పక్షపాతంగా, నిర్మొగమాటంగా ప్రవర్తించేవ్యక్తులు అరుదు.

కావున మన్నార్‌రావునాయుడుగారు తగుజాగ్రత్త వహించి యీ కట్టెల కఱవును వారంరోజుల లోపలనే తీరుస్తారని నమ్ముచున్నాము.

## ధన్వంతరి జయంతి

26 తేదీ ధారద్వాజాశ్రమంలో శ్రీ పల్ అర్జి చేటి తులవారి అధ్యక్షతక్రిందను, సంస్కృత కళాశాలలో యోగరత్నాకర అమృతకర వ్యాఖ్యాత శ్రీమాన్ శ్రీనివాసాచార్యులవారి అధ్యక్షతక్రిందను శ్రీ ధన్వంతరి జయంత్యుత్సవములు జయప్రదంగా జరిగినవి.

ఈ జయంతి రెండుచోట్లకంటే ఏకంగా పురమందిరాన జరిపి అందరినిపిలిచి దూశి భూపతితమైన ఆయుర్వేద ప్రాశస్త్యాన్ని పదిమందికి వినిపించి యుంటే యీ సదవకాశం ఎంతో రాణించేది. ఉపకరించేది.

* * *

పొణూరు సుబ్బరామయ్యగారికేసు 29 తేదికి వాయిదా. అంటే యీ దినమే. ప్రాసిక్యూషన్ తరపున ఇక ఒక్క మాజీకోటరెడ్డిగారు మాత్రమే విచారింపబడవలసివున్నారు.

* * *

బెజవాడ వెంకటనారాయణరెడ్డిగారికి 25 తేది నుండి మళ్ళీ పెరోలు పొడిగించిరి.

* * *

వెన్నెలగంటి రాఘవయ్యగారు 15 రోజులు పెరోలుమీద అమరావతి (వేరార్) జైలునుంచి 25 తేది వచ్చిరి. రాఘవయ్యను చూసి సంతసించు విద్యార్థులు గుమికూడిన వారి బావగారికి చాలా బాధ్యగావున్నది.

బజారు ధరలు:

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1-కి రు 135 to 148 | |
| రాగులు | .. | 195-0-0 |
| జొన్నలు | .. | 215-0-0 |
| సజ్జలు | .. | 215-0-0 |
| బంగారు | సవర (మద్రాసు) రు | 55-2-0 |
| వెండి | తులం .. | 1-4-0 |

జమీన్ రైతు
29-10-43.

## ఆంధ్ర మహాసభ

23 వ ఆంధ్ర మహాసభ, బళ్లారిలో, ప్రత్యేకంగా నిర్మించబడిన "విజయనగరం" లో సర్ విజయాగారి అధ్యక్షతన జయప్రదంగా జరిగింది.

ఆంధ్రరాష్ట్ర సమస్య, భారత రాజకీయ సమస్యలకు అవినాభావ సంబంధం కలదని, సభవారంగీకరించారనుటకు సూచనగా, శ్రీ కోటంరాజు రామారావుగారు ప్రవేశపెట్టిన "రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కార తీర్మానాన్ని" ఆమోదించి, భారత రాజకీయ రంగంలో ఆంధ్రులు అప్రమత్తులై యుండరని యెరిగింపచేశారు.

భారత రాజకీయ సమస్యా పరిష్కారమునకు ఆచరణయోగ్యమైన మార్గాన్ని సూచించే తీర్మానంచేసిన ఆంధ్రమహాసభవారిని అభినందిస్తున్నాం.

ఆంధ్రులు చిరకాలంగా, కోరుతూన్న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం యింతవరకు సాధించలేక పోవటం ఆంధ్రుల దౌర్భాగ్యమే అనాల్సివస్తూంది. సర్ విజయాగారు "భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రానికి,ప్రపంచ పీడిత ప్రజానాయకుడు మహాత్మా గాంధీఅంతటి వాని ఆమోదం వుండియు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రనిర్మాణం విషయంలో మహాత్ముని దీవెన లందియూ ఇంకా ఆంధ్రరాష్ట్రం ఏర్పడక పోవటం విచారకరం." అని ఆక్రందించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి భారతదేశంలోని ప్రముఖ రాజకీయ పక్షములన్నింటి ఆమోదము వుండి, ఏ పార్టీయొక్క ప్రాతికూల్యం లేని పరిస్థితులలోగూడ, ఇంకా ఆంధ్రరాష్ట్రం ఏర్పడకపోవటానికి సామ్రాజ్యవాదుల సంకుచితదృష్టి, వారి అనంగీకారములే కారణములని అందరూ యీపాటికైనా గ్రహించి యుంటారని కుంటాం.

ఈ వారిమందు, బళ్లారిలో సమావేశమైన 23 వ ఆంధ్రమహాసభ ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతా తీర్మానాన్ని మరొకసారి పునరుద్ఘాటిస్తూ తీర్మానంచేసింది. ఆ తీర్మాన ఫలితం సాధించుటకు, ఆంధ్రమహాసభ కార్యవర్గం సర్ విజయా నాయకత్వమున అవసర ఆందోళనా కార్యక్రమమును నిర్ణయించి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు బలం చేకూర్తురు గాక యని ఆశిస్తున్నాం.

రాయలసీమ సమస్యలపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుట ద్వారాను, సర్ విజయాగారు రాయలసీమసోదరులఅనుమానాలు, భయాలుతీర్చుతూ, అధ్యక్ష పీఠంనుంచి, పల్కిన వాక్కుల మూలంగాను, రాయలసీమ వాసుల సంశయాలు అంతర్థానమైవుంటాయని మానమ్మకం. ఇకనైన ఆంధ్రులందరూ, ఐక్యకంఠంతో ఆందోళనచేసి, అచిరకాలంలోనే, ఆంధ్రరాష్ట్ర సిద్ధికి తీవ్ర కృషిసల్పెదరు గాక యని కోరుచున్నాం.

ఈలోగా రాష్ట్ర నిర్మాణం జరుగునవరకు తెలుగు జిల్లాల ఆదాయ వ్యయాలు లెక్కాయించాలని, సెక్రటేరియట్, రివిన్యూబోర్డు, హైకోర్టు తెలుగుజిల్లాలకు వేరేమేర్పరచాలనిచేసిన తీర్మానమును ఆంధ్రులందరూ బలపరుస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి, ఈ విషయములో ప్రభుత్వం తనపూర్వ వైఖరిని మార్చుకొనేట్లు చేయాలి.

ఆంధ్రమహాసభతోపాటు రాయలసీమ ఆర్థిక మహాసభ, శ్రీ చుండూరు వెంకటరెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై, రాయలసీమ ఆర్థికాభివృద్ధికి తుంగభద్రామున్నగు ప్రాజెక్టులు వెన్వెంటనే నిర్మించాలని, పంచవర్ష ప్రణాళిక ఏర్పరచి, రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని తీర్మానాలు చేశారు.

వీటన్నింటిని సాధించుటలో సర్ విజయాగారి నాయకత్వమున, ఆంధ్రమహాసభ నూత్న పోకడలతో, కార్య రంగంలోకి దిగునుగాక యని ఆశించుచున్నాం.

• • •

## అర్థంలేని నిషేధం

గుంటూరుజిల్లా జాతీయ విద్యార్థి, యువజన సంఘాలను, ఆజిల్లా కలెక్టరు నిషేధించుటను మేం తీవ్రంగా నిరసిస్తున్నాం.

జాతీయ ప్రభుత్వసాధన ద్వారా, దేశరక్షణను జయప్రదంగా కొనసాగిస్తూ, ఫాసిస్టులను పరిమార్చుటకై, విద్యార్థులలో రాజకీయ చైతన్యం పెంపొందింపుటకుగా యేర్పడిన స్వచ్ఛంద జాతీయ సంఘాలను నిషేధించటం కన్నా అర్థరహితమైన చర్య మరొకటి వుండబోదని మా యభిప్రాయం.

ఆసంఘాలలో బాధ్యతాయుత స్థానాల నలంకరించి, విద్యార్థి, యువజనుల సేవచేస్తున్న వారిని పంచమాంగదళంగా ప్రకటించుతూ, దేశద్రోహులు సల్పిన విషప్రచార ఫలితమే యీ నిషేధకారణమని అనుమానించడం అసమంజసంకానేరదు.ఏమైనా జాతీయవిద్యార్థి,యువజన సంఘాలు నిషేధమైనాయి గుంటూరుజిల్లాలో. ఇక ఆ జిల్లాలో దేశద్రోహులు విచ్చలవిడిగా వ్యవహరించగలమని కులుకవచ్చు. కానివారి ఆశలన్నీ నిరాశలుగాక మానవు.

సంఘాలెన్నిటిని నిషేధించినా, సంఘ ఆశయాలను నిషేధించలేరు. దేశభక్తియుతమైన సంఘాలను నిషేధించినా, విద్యార్థి, యువజనులలో పాదుకపోయిన, మూర్తీభవించిన, జాతీయతను రూపుమాపగలరా ? అది అసాధ్యం !

దేశభక్తిని ప్రకటించటమే, అపచారముగుచో, యింక యీ ప్రభుత్వ విధానమునెట్లు అర్థంచేసుకోవాలో తెలియకున్నది. "వేవెల్ వైస్రాయి పదవి స్వీకరించాడు, రాజ్యాంగ ప్రతిష్టంభనా పరిష్కారమునకు ఆయన నూత్న ప్రయత్నాలు చేస్తాడు" అని తలపోయు వారికి యీ నిషేధం నిరాశను గొల్పటమే గాక, ఇది వేవెల్ పరిపాలనా విధానానికి ప్రాతిపదికయా అనిసందేహించడంగూడా తప్పుగాజాలదు. జాతీయవిద్యార్థి యువజన సంఘాలను నిషేధించుట ద్వారా ప్రభుత్వం అనవసరంగా, విద్యార్థి, యువజనుల క్రోధాగ్నిని రగిలించేయడం, జపానుపైన దండయాత్ర సాగించనున్న యీ సమయంలో అర్థంలేని చర్య యనక తప్పదు.

అ ప్రతిహతమైన విద్యార్థి, యువజనుల వైరాన్ని కొని తెచ్చుకొని, అశాంతి వాతావరణం సృష్టించుకోక వారి సంపూర్ణ సహకారం సంపాదించవలసిన యీ సమయంలో జాతీయ విద్యార్థి, యువజన సంఘాలని నిషేధించిన ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, వాటిపై విధించిన నిషేధాన్ని వెన్వెంటనేరద్దు చేయాలని, అది రద్దు అగువరకు విద్యార్థి, యువజనులే గాక, అన్ని సంస్థలు పార్టీభేదాలు పాటించక ఆందోళన చెయ్యాలని హెచ్చరించుచున్నాం. ——

# పత్రిక చదవని ప్రబుద్ధుడు!

## జమీన్ రైతు, రంగా అనుచరులపై 'ప్రజాశక్తి' సంపాదకుని కల్పిత నిందలు

### "పత్రిక సరిగా చదువుకొని అర్థంచేసుకోవాలి - తనకు అర్థంగాక పోతే మరెవరి చేతనైనా అర్థం చెప్పించుకోవాలి"

### కామ్రేడ్ చంద్రశేఖరరావుకు కొలనార్ సలహా.

జపానువారికి తోడ్పడే యే చర్యనైనా నిరసింపదగ్గదే। ఈ విషయంలో యెవరికీ వివాదం లేదు. అందువల్లనే జాతీయవాదులు సుభాష్‌బోస్ వైఖరిని నిరసించుచున్నారు.

"మనం ఒక్క ఇండియా ప్రయోజనానికే గాక, రష్యా, చైనా దేశాలతోకూడ కలసి, ప్రపంచంలోని అన్నిదేశాల ప్రయోజనాల కొరకు పోరాడుతున్నాం. ఇండియాపై జపాను దండయాత్ర జరిపితే ఆ బాధపడేది భారతీయులు గానీ మరొకరు గాదు" అని ఎ. ఐ. సి. సి. చర్చలకు ప్రత్యుత్తరంగా, బొంబాయిలో పండిట్ నెహ్రూ పల్కిన మాటలు యింకా మనందరి చెవులలో గింగురు మంటునే వున్నాయి.

ప్రఖ్యాత అగస్టు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పండితుడు "వైట్‌హాల్‌లో వారి ఆలోచనలేమైనా గానీ స్వాతంత్ర్య సమరాన్ని సాగించకుండా వుండలేము. చైనాకు, రష్యాకు మనం సహాయం చేయగలగడానికి ఇదే మార్గం," అని హెచ్చరించారు.

సర్దార్‌వల్లభాయ్ పటేల్ "జపానువారి మాటలను యెవ్వరూ నమ్మవద్దు" అని హెచ్చరించుతూ, "రష్యనుల మాదిరిగా, చైనావారి మాదిరిగా, స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి భారతీయులకు యిపుడు అవకాశం చిక్కింది. ఈ అవకాశాన్ని ప్రజలు జారవిడువగూడదు. ఇట్టి అవకాశం మరెన్నటికీ రాంపోవచ్చు" అని ప్రజలను హెచ్చరించారు.

అంతేగాదు, భారత భాగ్యవిధాత బాపూజీ "హింసను అవలంభించి అహింసను నప్పులపాలు చేయకండి" అని చేసిన హెచ్చరికనుగూడ మరువజాలం.

వీటికి కట్టుబడియే, నేడు భారతజాతి, ముందంజ వేస్తున్నది. జాతీయోద్యమ ఆవశ్యకత విషయంలో, ఇక యెవరికి సందేహం వుండదనియే నా నమ్మకం.

అగస్టు తీర్మానాన్ని ప్రతిఘటించి, వ్యతిరేకించిన కమ్యూనిస్టుల లాంటి దేశద్రోహులు మాత్రం జాతీయోద్యమాన్ని, అడుగడుగునా, వెనకకు త్రిప్పే వైఖరినే అవలంభించుచూ వున్నారు.

తమ జాతీయ విద్రోహ వైఖరికి కాంగ్రెస్ ఉరవాతగిలించుకోని, జాతీయోద్యమాన్ని నీరసింప చేయుటకు నడుమకట్టారు.

జాతీయోద్యమంలో, మితవాదులపై కోపయిన, బృందాలపై పంచమాంగదళమని విషప్రచారం చేస్తూ, జాతీయ శక్తులలో చీలికలు తేవటానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిమాయోపాయంలో పడకుందురు గాక యని జాతీయవాదులను కోరుచున్నాను.

మాట్లాడితే జపానువాడి ఏజంటు అనే పదప్రయోగం యెక్కువైంది, ఆంధ్రాలో రంగా అనుచరులలో కొందరు జపాను ఏజంట్లు అనుకల్పిత ప్రచారంచేస్తూ అటు రంగా అనుచరులలోను, ఇటు మొత్తంగా జాతీయశక్తులలోనూ చీలికలు తేవటానికి విషప్రచారం చేస్తున్నారు.

జమీన్‌రైతు పత్రిక విధ్వంసక చర్యల కార్యక్రమమునుబలపరుస్తూన్నదంటూ, 8-10-43 జమీన్ రైతు సంచికను ఉదహరించు చున్నాడు కామ్రేడ్ చంద్రం। కానీఅదే వ్యాసంలో విధ్వంసక చర్యల గురించి వ్రాస్తూ "గతించిన దాన్ని, ఇక ముందు జరుగబోయే దాన్నిగురించి తర్కించుకుంటూ కూర్చోక, జరుగుతున్న దాన్ని గురించి ఆలోచించుకోవటం మంచిది" అనువాక్యం కామ్రేడ్ చదువుతున్నాడో। లేదో। చదువుతున్నా అర్థం కాలేదేమో।

ఇక విధ్వంసక చర్యల విషయంలో ప్రజలదే తప్పులని గాంధీజీ తన లేఖలో ఖండించారా। ఈ విషయంలో, ఒక దే మాట. గాంధీజీ ఖండించి వున్నట్లయితే, ప్రభుత్వానికి పేచీ లేకుండా పొయ్యేది. హింసాకాండను గాంధీజీ పరితపించిన మాట మాత్రం వాస్తవం. హింసాకాండను గురించి గాంధీజీ తన లేఖలలో వైస్రాయికి వ్రాసిన మాటలు మచ్చుకుకొన్ని యిక్కడ పొందుపరుస్తున్నా. చూడండి గాంధీజీ మాటలకు యెంతటి విపరీతార్థాలు తీస్తున్నారో యీ ద్రోహులు.

"అమితంగా సెన్సార్ చెయ్యబడ్డ వార్తాపత్రికల రిపోర్టులు మినహా మరే ఆధారాలు లేకుండా, కాంగ్రెస్‌వారని ప్రభుత్వం లెక్కించినవారు చేసినారనే హింసను అనబడుదాన్ని ఖండించాలట" అను 31-12-42 లేఖలోని వాక్యం అర్థం కాలేదు కాబోలు: 29-1-43 లేఖలో హింసా కాండను గురించి వ్రాస్తూ "ప్రజలను వున్మాదులంచేసింది ప్రభుత్వం. ప్రభుత్వంవారు నాయకులందరిని అరెస్టుచేయటంతో "సింహబలంతో" హింసను ప్రారంభించారు. అదేమి కొద్దిపాటి హింసకాదు....దీనికితోడు, దేశమంతటా వ్యాపించిన క్షామంవల్ల కలుగుతున్న బాధలుగూడ తోడ్పడి యుండవచ్చు." అని తెల్పినారు.

7-3-43 తేదీ లేఖలో వర్కింగ్ కమిటీ సభ్యుని బాధ్య దాండుం ప్రయోగంలో నిమగ్నమైందనే ఆరోపణను గురించి వ్రాస్తూ "సింహపు హింస" తో పోల్చదగు అగస్టు 9 న ఒక్కుమ్మడిగా నాయకత్వపుఅరెస్టు జరిగినప్పుడనే ఆమె ఆ పనులతో నిమగ్నమైయుండవచ్చు." అన్నారు. ఐతే అగస్టు 9 తర్వాత జరిగిన వుదంతాలకు విచారమును మాత్రం తెల్పుతూ, వాటికి బాధ్యత ప్రభుత్వముదే అన్నారు గానీ, గాంధీజీ ప్రజలపై నిందవేయలేదు, అని విదితమౌతున్నా, లేనిపోని అపార్థాలను అంటగట్టి తప్పుడు ప్రచారం చెయ్యటం తగదు.

నాయకులందరు అరెస్టు అవటంలో, కార్యక్రమ రహితులగు ప్రజలు, ప్రభుత్వప్రేరిత ఉన్మాదంలో విధ్వంసక చర్యలకు గడంగినారు. కానీ వైస్రాయికి వ్రాసిన లేఖలో, తాను ఊహించిన కార్యక్రమంలో విధ్వంసక చర్యలు వుండెడివేకావు అని తెల్పారు: దానితో ప్రజలు, బయటవున్న జాతీయ నాయకులు అర్థంచేసుకొని, విధ్వంసక చర్యల పోలికే వెళ్లలేదు. విధ్వంసక చర్యలుమాని, సత్యాగ్రహ పంథా నవలంభించుచున్నారు. ఈకార్యక్రమము గూడ జపాను అనుకూల కార్యక్రమంగా పరిణమించునని తప్పుడు ప్రచారం చేయటం, పోరాట విముఖత్వమును చాటుటయేగాని మరొకటి గానేరదు. ఈవిధంగా, జాతీయోద్యమ ప్రతిఘాత వైఖరిని అనుసరించుచున్నారు కమ్యూనిస్టులు.

కమ్యూనిస్టుల దేశవిద్రోహపు లంపగొంది తనమును, బట్ట బయలుచేస్తే, అది పోర్జరీ అని తప్పు కోగలరా? అటు మాస్కోపీఠం వద్దైరాలనుంచి, లక్షలు లక్షలు ధన ప్రవాహం డిల్లీ పార్టీ కార్యాలయాలకు చేరుపోతే, ఏ ప్రజలు ఈ జాతీయ వుద్యమ కాలంలో జాతీయవిద్రోహులకు,వుద్యమ వంచకులకు యిచ్చారు? పార్టీ సభ్యులే త్యాగం చేశారనుకుందామా అంటే, ఆస్తిలేని పేదలు, వేలకు వేలు యిచ్చినారంటే నమ్మగలమా? ఈవిషయంలో 26-9-43 సంచికలో శ్రీ విప్పల వెంకటేశ్వరరావుగారు విసరిన సవాల్ ఇంకా వుండనేవుంది.

—కొలనా కి.వ. పేటలో.

# రాయలసీమవారికి "బ్లాంక్ ఛెక్కే" గాదు, బ్యాంకే యిచ్చేస్తాం!

వివిధ ప్రాంతాలనుంచి, ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలనుంచి 1500 ప్రతినిధులు వచ్చారు. కోస్తాజిల్లాలనుంచి వచ్చిన ప్రతినిధులకు బళ్ళారి రైల్వేస్టేషనులో మంగళవాయిద్యములతో స్వాగతమివ్వబడింది.

రాయలసీమ క్షామనివారణకై బొంబాయిలో విరాళాలను సేకరిస్తున్న శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు కార్యభారంవల్ల తాము మహాసభకు రాజాలకపోతున్నామని తంతినిచ్చారు. మహాసభ జయప్రదంగా జరగాలని పంతులుగారు ఆశీర్వదించారు.

జంటి జబ్బువల్ల తాము బళ్ళారికి రాజాలకపోతున్నామని మహాసభ జయప్రదంగా జరగగలదని విశ్వసిస్తున్నామనీ శ్రీ బులుసు సాంబమూర్తిగారి వద్దనుంచి ఒక సందేశం వచ్చింది.

ఇతర ప్రముఖులు మరికొందరుకూడా మహాసభ విజయాన్ని ఆకాంక్షిస్తూ సందేశాల్ని పంపించారు.

మహాసభ జరుగుతున్న ఆవరణకు "విజయనగరం" అని నామకరణం చేయబడింది. దాని సింహద్వారానికి శ్రీకృష్ణదేవరాయల పేరుపెట్టబడింది.

మహాసభాస్థలం బళ్ళారి రైల్వేస్టేషన్‌కు నాలుగు ఫర్లాంగులలో వుంది. జిల్లాలవారీగా ప్రతినిధులకు ఏర్పరచబడిన బసలతో, మహాసభకై నిర్మించబడిన పెద్ద పందిరితో, పచ్చని తోరణాలతో, వన్నె చిన్నెల అలంకారాలతో, బ్రహ్మాండమైన సభావేదికతో "విజయనగరం" నిజంగా ఒక మహానగరం వలెనే కనబడుతున్నది.

చారిత్రాత్మక దృశ్యాలమధ్య 23 తేదీ వుదయం సమావేశమైన 23 వ ఆంధ్రమహాసభలో సర్ విజయాగారు అధ్యక్ష వేదికపైనుంచి చేసిన గంభీరోపన్యాసంలోనికొన్ని భాగాలు.

"నన్ను మళ్ళీ ఆంధ్రమహాసభా సమావేశానికి అధ్యక్షత వహించవలసిందని కోరుతూ, నా యెడల మీకుగల విశ్వాసాన్ని ప్రకటించినందుకు మీకు నేను అత్యంత కృతజ్ఞుణ్ణి. మీరు నాపైమోపిన కార్యభారాన్ని నిర్వర్తించగల శక్తిని ప్రసాదించమని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను.

విశాఖపట్టణంలో రెండు సంవత్సరాల క్రితం గత సమావేశం జరిగిన తరువాత సేట్ జమనలాల్ బజాజ్, శ్రీ భాయి మహదేవ దేశాయ్, బికనీర్ మహారాజా, కొచ్చిన్ మహారాజాగార్లు, ఆంధ్రులలో శ్రీ డాక్టర్ ఈద్పుగంటి రాఘవేంద్రరావుగారు సర్. కె. వి. రెడ్డినాయుడు ప్రభృతులనేకుల మరణానికి మనం సంతాపంపొందుతున్నాం.

అంతర్జాతీయ పరిస్థితి, యుద్ధపరిస్థితి యిప్పుడు ఉన్నంత ఆశావహంగా ఇంతకు ముందెన్నడూ లేదు. భారతరాజకీయపరిస్థితి యిపుడున్నంత అధ్వాన్నంగా మరెప్పుడూ లేదు. భారత రాజకీయపరిస్థితిని ప్రపంచ రాజకీయాలతో సమ్మిళితం చెయ్యడం రాజకీయ వేత్తల బాధ్యత అయివున్నది.

మిత్రమండలికి యుద్ధం అనుకూలంగా వున్నది. విజయలక్ష్మి మిత్రరాజ్యాలనే వరించే సూచనలు కనిపిస్తున్నవి. విజయోదయాన్ని సూచించే యీ వాతావరణంలో యుద్ధ లక్ష్యాలను పునరాలోచనచేసి ప్రకటించే అవసరం ఏర్పడినది. ఈ సమయంలో మనకు అట్లాంటిక్ చార్టర్ సంగతి స్ఫురిస్తుంది. చర్చిల్ వెనుకటివలెనే ఇంకా ఇండియాకు వర్తించదనే అంటూవుంటే ఆ పనిచెయ్యడానికి మరొకరు ముందుకు రావాలి.

భారతదేశ పరిస్థితి యింతకు [illegible] విషమించలేదు. కాంగ్రెస్‌నాయకులు నిర్బంధించబడివున్నారు. ఇతరరాజకీయ పక్షాలను బ్రిటిష్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలివేసింది. వైస్రాయి కౌన్సిల్ మాత్రం రెండింతలు విస్తరించబడినది. ఎంత విస్తరించబడినా ప్రయోజనం మాత్రం శూన్యమే అయినది.

బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెస్‌తో రాజీపడవలసి వస్తుంది; అప్పుడు ముస్లింలీగ్‌కూడా లొంగక తప్పదు, వస్తుంది.

## ఆంధ్రరాష్ట్ర సంపాదనకు రాయలసీమ సోదరులు అనుమానాలువీడి ముందంజ వెయ్యాలి

"ఆంధ్రజాతికి జై", "ఆంధ్రరాష్ట్రానికి జై", "ఆంధ్రమహాసభకు జై", "సర్ విజయాకు జై"—ఇట్టి గంభీర నినాదాలతో బళ్లారి ప్రతిధ్వనించింది. ఆంధ్రమహాసభ సందర్భంలో బళ్లారి నమధికోత్సాహంతో ఒక మహాపర్వదినాన్ని చేసుకుంటున్నట్లుగా తోస్తున్నది.

వివిధ ప్రాంతాలనుంచి ప్రతినిధులేమి, ప్రేక్షకులేమి తీర్థయాత్రకు వచ్చినట్లుగా విరగబడుతువచ్చారు.

మహాసభాధ్యక్షులు సర్ విజయా ఆరోగ్యసిద్ధుగా చేరారు. మార్గమధ్యంలోని ప్రాంతాలలో వేలకొలది ప్రజలు మహాసభాధ్యక్షునికి అఖండ సన్మానాలను చేశారు. ఆటూరు పుర జనులపక్షాన, రెడ్డి యువజన సంఘంవారి పక్షాన వారికి సన్మానపత్రం సమర్పించబడింది.

———:○:•:○:———

యుద్ధంతో ఇండియాను సంబంధించడం మంచిదే అని నేను భావిస్తాను. యుద్ధంవల్ల సంఘటనలు అతి త్వరితగతిని ఘటిల్లుతున్నవి.

అమెరికనుల యుద్ధతంత్రంలో ఇండియాయే ప్రధానాశ్రయంగా వుండవచ్చు. బహుశా ప్రథమంలో అండమాన్సు, తరువాత బర్మా మలయాలపైన ఆటు [illegible] మీదుగాను, దండయాత్రలు జరగవచ్చు. మరొకవంక బర్మా రోడ్డుమీదుగాను, చైనానుంచి కూడా జపాన్‌పై యుద్ధచర్యలు జరగవచ్చు.

ఇండియాను కేవలం రక్షించుకోవడమే యుద్ధతంత్రంలోని విధానంగా భావించబడినపుడు జపాన్ ప్రమాదాన్ని ఎదుర్కొనడం తప్ప రాజకీయాల జోక్యం కలిగించుకోవలసిన పనిలేకపోయింది. ఇప్పుడు ఎదురు ముట్టడికి సమయం ఆసన్నమైనది. కనుక సైనిక ప్రభుత్వముకంటె మరింత కట్టుదిట్టమైన ప్రభుత్వము అవసరం అవుతుంది.

ఈ సమయంలో ప్రజల సానుభూతి సహకారాలు, బహుశ రక్షణపు ఏర్పాట్లు ఎంతైనా అవసరం. ఇండియాకు హిమాలయ పర్వతాలు, బంగాళాఖాతంఎంతముఖ్యమో, ప్రజలుకూడా అంతేముఖ్యం ఈమాట నెవరు కాదనలేరు.

లండన్‌లో వున్నప్పుడే కొత్త వైస్రాయి ఏవో సదుద్దేశాలను, ఆశయాలను ఎత్తిచాటుతూవచ్చినాడు. ఆయనకు వీడ్కోలు యివ్వడానికి ముందు బ్రిటిష్ ప్రభుత్వము, ఇండియా చేరగానే యీ విధమైన చర్యలను తీసుకోవలసిందని ఆదేశించగలదా?

ఆయన తీసుకోదగివున్న చర్యల నీవిధంగా సంపుటీకరించవచ్చు.

1. రాజకీయ నిర్బంధితుల విడుదల, 2. సర్. స్టాఫర్డ్ క్రిప్స్‌ద్వారానే మళ్ళీ కాంగ్రెస్ నాయకులతో రాయబారాలు. 3. జాతీయోద్యమానికి వ్యతిరేకంగా కమ్యూనలిజానికి దోహద మీయము అని బ్రిటిష్ ప్రభుత్వం బహిరంగంగా చాటడం. 4. అట్లాంటిక్ చార్టరులోని నాలుగు స్వాతంత్ర్య సూత్రాలూ ఇండియాకు ఇతరజాతులకు సంపూర్ణంగా వర్తిస్తవని ప్రకటన చెయ్యడం. 5. కాంగ్రెసు, సర్ స్టాఫర్డ్ క్రిప్సుల సంభాషణల పర్యవసానంగా తేలిన అంతిమ ప్రతిపాదనల నాధారంగా చేసుకుని, ఒకజాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పడం. పైగా వీటికి తోడుగా వైస్రాయి వీటో అధికార సమస్యపైన, రక్షణ సమస్యపైన ఒక అనుకూలమైన ఒడంబడిక, ఈ ఒడంబడికపై అధికారం ఇండియాలోని మిత్రరాజ్యాల యుద్ధసంఘానికి చెందివుండాలి. 6. బర్మా స్వాతంత్ర్యాన్ని గురించి ప్రకటించడం. తరువాత ఇండో ఏషియా స్వాతంత్ర్య ప్రకటనకుకూడా తగిన ఏర్పాట్లుచెయ్యడం ఇవీ.

బడ్జెటు సమస్యపై అనేకసార్లు మదరాసు గవర్నరుతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి వున్నాను. రాష్ట్రీయుడాయ వ్యయాల్ని ప్రత్యేకించే ఏర్పాటుచేయవలసినదని ఎన్నోసార్లు చెప్పాను. మనం చెలిచ్చిన యీ కోర్కె బహుసమంజసమూ న్యాయసమ్మతమూ అయినది. దీనిని మదరాసు గవర్నరుగారు నిరాకరించడం చాలా దురదృష్ట విషయం. యుద్ధకారణంగా యితఃపూర్వం జరిగిన ఏర్పాట్లకు భిన్నంగా వర్తించడానికి తనకు సెక్రటేరియట్ అభ్యంతరం చెబుతున్నదనీ, యీ లెక్కలు తేల్చడానికి వారినంత కాగితంలేదనీ నాకు ఆయన సమాధానం యిచ్చారు. కోటానుకోట్లుగావున్న [illegible] మన రాష్ట్రీ ఆదాయ వ్యయాలు తెలుసు [illegible] కుతూహలం వెలిబుచ్చినదానికి వచ్చి [illegible] కానిఇంగ్లండులోని మహామేధావులు ప్రతిరోజూకూడా మనం ప్రజాస్వామికయుగంలో జీవిస్తున్నామని చెబుతూ వుంటారు.

సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ కిందటి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఇండియాకు వచ్చినపుడు నేను ఆంధ్రరాష్ట్ర సమస్యనుగూర్చి సమగ్రంగా వివరించాను.

రాజ్యాంగం నిర్ణయించే ప్రభుత్వంతోసంప్రదించి, రాష్ట్రసిద్ధిపొందే భారం మన నాయకులదే అని ఆయన ఉద్ఘాటించినారు.

ఈ సమయంలో నేను ఒకటి చెబుతాను. మహాసభ, కాంగ్రెస్, లీగ్, హిందూమహాసభలవలె రాజకీయసంస్థ కాకపోయినా మనం యికముందు అసెంబ్లీ శాసనసభలకు ఆంధ్రమహాసభలోనివారినే ప్రతినిధులుగా ఎన్నుకోవాలి.

ఆంధ్రరాష్ట్ర సమస్యా పరిష్కారానికి పూనుకోవడమే తమ ప్రధాన కర్తవ్యంగా భావించేవారినే మనం శాసన సభలకు ప్రతినిధులుగా ఎన్నుకోవాలి. అలాగున ఎన్నుకొనే ప్రతినిధులు ఏదో ఒకపక్షంలో చేరినవారు అయి ఉండవచ్చునా అన్న అంశానికి యిప్పుడప్పుడే సమాధానం చెప్పలేను. ఒకవేళ పార్లమెంటరీ సంస్థలే లేకపోవచ్చును.

ఇంగ్లండు పరంపరగా విజయాలు చూరగొంటున్నది. అమెరికా తన సంపదతో ప్రపంచాధిపత్యం వహించే తలంపుతో పరిశ్రమలను పునరుద్ధరించుకొంటున్నది, రష్యా యూరప్‌లోని తన ప్రాబల్యం హెచ్చింప జూస్తున్నది. కాని భారతమాత మాట?

భారతమాత భవిష్యత్తు అంధకార బంధురంగా వున్నది. బ్రిటన్ చేసిన వాగ్దానాలలో నూటికి ఒకవంతు నెరవేర్చినా మనకు ఏదో ఒక విధమైన పార్లమెంటు ఏర్పడుతుంది. అలా ఏర్పడే సమయాన మన ఆంధ్రుల తరపున సక్రమంగా ప్రాతినిధ్యంవహించి కార్యనిర్వహణ చెయ్యగలవారినే మనం ఎన్నుకోవాలి.

దేశంలో ఆంధ్రభాష మాట్లాడే ప్రాంతాలవారినందరినీ ఒకే ఒక వర్గంగా ఐక్యపరచడమే మన గమ్యస్థానం. ఈ ప్రయత్నంలో మనకు విజయం కలగాలంటే దూరప్రాంతాలలోవున్న ఆంధ్రులకు వారికి సాయం చెయ్యాలి.

అర్థరహితమైన పాకిస్థాన్‌నుంచి, పరిపాలనా విధానంలో చిన్నచిన్న మార్పులదాకా చాలా దేశీయ పునర్నిర్మాణాలు జరుగుతవి. ప్రజాపరిషత్తులోమనకు ప్రత్యేక రాష్ట్రం రావడం నిస్సందేహం. ప్రత్యేక స్వయం పరిపాలక రాష్ట్రాల సూత్రాన్ని పెద్ద రాజకీయపక్షాలు ఆమోదించినవి.

కాని జాగ్రత్త! దురూహలు ప్రజాసంఘాల్లో తలెత్తడం సామాన్యమే. పాకిస్థాను ప్రతిపాదకులుకాదుగాని, ఇండియా పునర్విభజన వాయిదా వేయవచ్చు.

రాష్ట్రీ ఆందోళన ఆంధ్రదేశమంతటా దినదినాభివృద్ధిచెందుతూన్నది. రాష్ట్రీయాపనసభ, ప్రజామంత్రివర్గం దీనికి దోహదమిచ్చినవి. ఇండియా కార్యదర్శిదే ఇకముందు అడుగు వేయాల్సిన బాధ్యత.

సోదర సోదరీమణులారా, ఇండియాలో మెద్దతమైన సంస్కారానికిగాని అమెరీగారు, అయన చేతులలో అధికారం వున్నంతవరకు; భారతదేశ పునర్విభజన ప్రజాపరిషత్తు చేతులలోకి రావంతవరకు మనం అమెరికే రాష్ట్రం యిచ్చేటట్లుగా చేయాలి;

ఆంధ్రరాష్ట్రముమ గురించి కొందరు స్నేహితులకున్న సందేహాలనుతీరుస్తాను. పాకిస్థానుకు, ఆంధ్రరాష్ట్రానికి యెట్టిబంధమైన సామరస్యంలేదు. మహాత్మాగాంధీగారు అన్నట్లు, ఇతర భారతదేశంతో సంబంధంలేని ప్రత్యేక జాతిగా ఆంధ్రులు తమనెంచుకోవటంలేదు. సంపూర్ణ స్వాతంత్ర్యం అనుభవించే ఒక ప్రత్యేకస్థానాన్ని నిర్మించటమే పాకిస్థాన్ వాదంకోరేది. అందుకని ఈ రెంటికీ ఏకలక్షణాలేమీలేవు.

మహాత్ముడు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకాభిప్రాయం కలిగి ఉన్నాడని మనదేశంలో కొన్నిచోట్ల ఉన్న నమ్మకం అర్థంలేనిది. ఆయన ఆశీర్వాదం, సహకారం మనకు ఉన్నవి. భాషాప్రయుక్త రాష్ట్రవిభజన కాంగ్రెసు వారామోదించటానికి ఆయనే కారణం. ప్రపంచలోకాల్లా ప్రతిభావంతుడగు మహాత్ముని సహాయం ఉండికూడా మనం ముందుకుపోలేకపోవటం మన శక్తిహీనతనే చాటుతున్నది.

ఇక మీద యుద్ధం ఏక్షణంలోనైనా ఆఖరుకావచ్చు. భారతదేశం ఆకలి మంటలతో మండిపోతున్నది. యుద్ధం పూర్తికాగానే ఏదో ఒక పునర్నిర్మాణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కాబట్టి అందుకు మనం సిద్ధపడివుండాలి.

తిరిగి గత పరిస్థితులే ఏర్పడకుండాకూడా చూసుకోవాలి. ఉద్యోగాల విషయంలో ఈ శ్రద్ధవహించడం చాలా ముఖ్యం. మద్రాస్ బడ్జెట్ విభజన కోసం మనం పోరాడుతూవుండవలసిందే. యిటువంటి స్థితి పునఃపరిశీలన జరపవలసిందనికూడా మనం ప్రభుత్వాన్ని కోరాలి.

మన విశ్వవిద్యాలయం మొదలైన ఆంధ్రసంస్థల అభివృద్ధికి తగినంత అవకాశాన్ని కలుగజేయాలి. ఈ సంస్థలు యావదాంధ్రదేశానికీ వర్తించేలా చూడడానికీ, ఇప్పటికంటె ఎక్కువ జయప్రదంగా పనిచేయడానికీ, వీటి అధికారాలను సువిస్తృతం చేయడం అవసరం.

తుంగభద్ర, ఎగువగోదావరి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో మనం ఒక క్షణంకూడా జాప్యం చేయడానికి వీల్లేదు. వీటిని యుద్ధసమయ ప్రాజెక్టులగానే ఎంచి, వీటిని నిర్మించబూనుకోవడం అవసరం.

బందరు, మొదలైన రేవులను నైజాం ప్రభుత్వం కలుపుకుంటుందని కొంతమంది భయపడుతున్నారు. మనబొందిలో ప్రాణాలు వుండగా, అటువంటి జరగనివ్వమని ఘంటాపథంగా చెబుతున్నాను.

ఆంధ్రరాష్ట్ర ఆవశ్యకతను గురించి భారతీయులకు తెలియజేయడానికి ఒక ప్రచారశాఖ ఏర్పడుతుంది.

రాయలసీమ వాసుల అనవసర అనుమానాలను పోగొట్టు విషయమై నల్లగొండ శ్రీబాగ్ ఒడంబడికను అనుసరించే మనం నడవాలి. మనం అందరం రక్తసంబంధంగల సోదరులం. రాష్ట్రనిర్మాణం విషయంలో రాయలసీమ సోదరులకు "బ్లాంక్ చెక్" ఇస్తున్నానని ఇదివరకు చెప్పివున్నాను. ఆ మాట నేను పునరుద్ఘాటిస్తూ ఒక్క "బ్లాంక్ చెక్" మాత్రమే కాదు, మొత్తం "బ్యాంకే" ఇస్తానని చెప్పగలుగుతున్నాను. ఇదివరలో కొన్ని అభిప్రాయభేదాలు వున్నవని నాకు తెలుసు. కాని, మన గృహవిషయాలలో అధికారం మనకులేదన్న విషయాన్ని మరచిపోవద్దు. అసలు మన గృహమే "నానాగోత్రేక్య"గా వున్నది. ఇందులో మనభాగం పరిహాస్యం.

మనరాష్ట్రం మనకు ఏర్పడినవాడు మన గృహచ్ఛిద్రాలన్నీ తొలగిపోతవి. పరస్పరంగా ఇంతకంటె ఎక్కువగా ఏకాభిప్రాయం ఏర్పడుతుందని నా నిశ్చితాభిప్రాయం."

## ఆంధ్రమహాసభ తీర్మానాలు

యుద్ధం జరుగుతున్నంత కాలం తాత్కాలిక ఒడంబడిక బ్రిటిష్-ఇండియాల మధ్యకుదరాల్సిన అవసరాన్ని ఉద్ఘాటిస్తూ, విజయాగారు అధ్యక్షోపన్యాసంలో సూచించిన విధానాన్ని, కొద్ది మార్పులతో బలపరిచే, రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కార తీర్మానమును, నేషనల్ హెరాల్డు పత్రికా సంపాదకులు శ్రీ కోటంరాజు, రామారావుగారు ప్రతిపాదించారు. తీర్మానంపై మాట్లాడుతూ రామారావుగారు. "ఈ కనీస షరతులకు విరుద్ధంగా నడిచే రాజీ ఒప్పుకొనే వానికంటే, కాంగ్రెస్‌వారు జైళ్లలోనే వుంటారు" అన్నారు.

రాజీకి కనీస షరతులు

1. రాజకీయ ఖైదీల విడుదల.

2. వీలైతే క్రిప్సు ద్వారానే, తిరిగి కాంగ్రెస్‌తో రాయబారాలు జరపటం.

3. మతాలవారి విభజించి పరిపాలించే విధానాన్ని బ్రిటిషువారలు కొంటు ప్రకటన చెయ్యటం..

4. వీలైనంత త్వరలో అట్లాంటిక్ ఛార్టర్ పరతంత్ర దేశాలకు వర్తింపచేయటం.

5. జాతీయ ప్రభుత్వమును మూలముగా పెట్టుకొని రాజీ సంభాషణలుజరగాలి. అందులో (అ) వైస్రాయి పీఠో అధికారం విషయమై గౌరవ ప్రదమైన రాజీ, (ఆ) సంయుక్త బాధ్యతవుంది, మిత్రమండలి యుద్ధ సంఘానికిలోబడి, దేశరక్షణ కాలమై, జాతీయ ప్రభుత్వముకు పెత్తనం. (ఇ) బర్మా స్వాతంత్ర్యం ప్రకటించి, అంతిమ స్వాతంత్ర్య సిద్ధికి ఇండో-ఏషియా సురయూరు చేయటం.

* * *

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు, చరిత్ర శోధన శాఖను స్థాపించి, వారి యాజమాన్యమున ఆంధ్రదేశ చరిత్రను ప్రకటించాలని, విశ్వవిద్యాలయముకు సంబంధించిన విద్యాసంస్థలలో సగం రాయలసీమలో స్థాపించాలనీ, తిరుపతి కాలేజిని అనంతపురం కాలేజిని ఆంధ్రవిశ్వవిద్యాలయముకు మార్చాలని, తీర్మానించారు.

* * *

తుంగభద్ర, సంగమేశ్వరం మొదలగు రాయలసీమ ప్రాజెక్టులకు ఆందోళన చేయాలని తీర్మానించుచూ, వాటి నిర్మాణానికయ్యే ఖర్చురానున్న ఆంధ్ర రాష్ట్రీ బడ్జెటులో ప్రథమ ఖర్చుగా వుంటుందనే విజయాగారి వాగ్దానాన్ని సభవారంగీకరించారు.

* * *

ప్రముఖ ఆర్థిక శాస్త్రజ్ఞులు, రాయలసీమ నాయకులతోను కలసి, రాయలసీమ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక తయారు చేయించుటకు తీర్మానించారు.

* * *

ప్రత్యేకాంధ్ర రాష్ట్రావిశ్కరణను పునరుద్ఘాటించే తీర్మానంచేసిన పిమ్మట, అంతవరకు ఆంధ్రజిల్లాల ఆయవ్యయాలను కేటాయించాలని, ఆంధ్రజిల్లాలకు ప్రత్యేకంగ సెక్రటేరియట్, రివిన్యూబోర్డు, హైకోర్టులు రాయలసీమ ప్రజల కంగీకృతమయ్యే స్థానంలో ఏర్పరచాలని కోరుచూ తీర్మానించారు.

రానున్న ఆంధ్రరాష్ట్రానికి మదరాసే ముఖ్య పట్టణంగా వుండాలనే 1938 తీర్మానాన్ని తిరిగి పునరుద్ఘాటించారు.

సభలు 26 తేదీ తెల్లవారు జాము 2 గంటలకు సమాప్త మయ్యాయి.

---

కృష్ణాజిల్లా యెడ్ల పందెములు.

కుమ్మమూరు గ్రామ జాతీయ యువజన సంఘం వారిచే, నవంబర్ 7 తేదీనుంచి పందెములుజరుగును.

1. 22 ఫర్లాంగులు బండిని వేగముగ లాగుట.

2. రెండు చక్రాలు పూటీ కట్టుకుని, 166 పౌనుల యిసుక బస్తాలు 10 వేసుకొని, 15 నిముషములలో ఎక్కువ దూరం బండిని లాగుట. ప్రతి పోటీలో మొదటి ప్రయిజు పెద్ద వెండి గంటలు రెండు, రెండవ ప్రయిజు రెండు చిన్న వెండి గంటలు ఇవ్వ బడును.

---

# పారిశ్రామికాభివృద్ధికి పంచవర్ష ప్రణాళిక

## పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పడితే క్షామదేవత తలయెత్తజాలదు

రాయలసీమ ఆర్థిక మహాసభ "విజయనగర్" భవనంలో జరిగింది. శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

గవర్నరు అడ్వయిజరు శ్రీ కొంతి రామమూర్తిగారు సభను ప్రారంభిస్తూ రాయలసీమలార్థికాభివృద్ధికి ప్రభుత్వం ఏమిచేయదలచినదో ప్రజలకు చెప్పేఅవకాశం కలుగుతుంది కనక, సభా ప్రారంభానికి తాను వెనువెంటనే అంగీకరించానన్నారు.

ఫామిన్‌కోడ్ రివిజన్ కమిటీవారు చేసిన సిఫారసుల ననుసరించి ఏర్పరచిన ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డువారు, కమిటీవారుచేసిన సిఫారసులు సలహాలమగూర్చి సమగ్రంగా సమాలోచనలు సాగించారనీ రామమూర్తిగారు అన్నారు.

వ్యవసాయం, నీటి సాగుబడి, పరిశ్రమలను గురించి ప్రసంగిస్తూ, రాయలసీమ వ్యవసాయ సందర్భాన్ని గురించి యోచించినపుడల్లా తుంగభద్రా ప్రాజెక్టు మనస్సుకు తట్టుతుందన్నారు.

తుంగభద్రానదీ జలాల విభాగంలో మదరాసు హైదరాబాదు ప్రభుత్వాలు ఒక తాత్కాలిక నిర్ణయానికి వచ్చినవి. ఇంకా ఒకచిన్న విషయం మిగిలి వుంది. రిజర్వాయర్ నిర్మాణానికయ్యే వ్యయం రెండు ప్రభుత్వాలూ భరించాలి. ఈ రిజర్వాయర్ లేకుండానే మనకు నీరు యిప్పుడు వస్తున్నది కనక, అప్పుడు కూడా నీటిని రానిస్తూనే ఉండాలి.

ఈ విషయం త్వరలోనే తేలిపోవచ్చునని తాను తలపోస్తున్నాననీ, యుద్ధం పూర్తికాగానే మదరాసు ప్రభుత్వం తుంగభద్రా ప్రణాళికను మంజూరు చేస్తుందనీ రామమూర్తిగారు చెప్పారు.

తుంగభద్రా ప్రాజెక్టు ఆచరణలోకి రావడానికి రాయలసీమ ప్రజలెంత కుతూహలంతో వున్నారో, ప్రభుత్వంకూడా అంత కుతూహలాన్నీ కలిగివున్నదనీగూడా రామమూర్తిగారు అన్నారు.

తుంగభద్రా ప్రాజెక్టుమాట అలావున్నా, యింకా అనేక చిన్నచిన్న నీరుపారుదల ప్రయత్నాలను ప్రభుత్వం ఆమోదించి, పనిచేయిస్తున్నదనిచెప్పారు.

ఆహారధాన్యాలను ఎక్కువగా పండించే స్కీములో 300 యకరాల భూమిలో తొమ్మిది లక్షల రూపాయల వ్యయంపైన 11 స్కీములు పని చేయించబడుతూన్నవని ఆయన చెప్పారు,

"పెద్ద స్కీములు కొన్ని విచారించబడుతున్నవి. జమ్మలమడుగు తాలూకాలోని గండికోట రిజర్వాయర్ స్కీముకు మూడుకోట్ల రూపాయలు అంచనా వేయబడినది. దీనివల్ల ఒక లక్షయకరాలు మెరక భూమి, ఒక లక్షయకరాలు పల్లపుభూమి సాగు అయి పంటలు పండుతవి. అనంతపురం జిల్లాలోని పెన్నార్ కుముద్వతీ ప్రాజెక్టు యుద్ధానంతరంపరకూ వాయిదా వేయబడినది.

రాజధానిలో ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక తయారుచేసినపుడు విశేషంగా అభివృద్ధినందని రాయలసీమ విషయానికి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం యిస్తుంది." అన్నారు.

అధ్యక్షోపన్యాసం

"రాయలసీమ ఆర్థిక మహాసభ"కు అధ్యక్షత వహిస్తూ శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు "క్షామపీడిత రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి జరచాలి; ఈ రాయలసీమ ఒకానొకప్పుడు మహదైశ్వర్యంతో తులతూగిన పవిత్ర భూమి" అని చెప్పారు.

"యుద్ధ పరిస్థితులవల్ల చిక్కులు, ఆటంకాలు ఎన్ని ఎల్లావున్నప్పటికీ, రాయలసీమలో కొత్త పరిశ్రమలు ప్రారంభించటానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

"ఇందు నిమిత్తమై ఒక సంఘాన్ని యేర్పాటు చెయ్యాలి, ఆ సంఘంవారు రాయలసీమలో, ఆంధ్రదేశం మిగతా ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి గల అవకాశాలను పరిశోధించాలి. ఈ పరిశ్రమలను స్థాపించడానికి అవసరమైన ధనాన్ని, ప్రభుత్వం నుంచి తత్సంబంధమైన సౌకర్యాల్ని సంపాదించడానికి ఈ సంఘంవారు కృషిచెయ్యాలి."

ప్రపంచంలోని యితర దేశాలలో గల స్వాభావిక జనిజసంపదలను గురించి వివరించిన మీదట ఆయన యిల్లా చెప్పారు.

"మొత్తంమీద భారతదేశంలో ఇనుము, మాంగనీస్, మైకా ఇంకా యితర ఖనిజాలు కొల్లలు కొల్లలుగా లభిస్తాయి. హైడ్రో—ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు నిర్మించడానికికూడా ఉత్తమ అవకాశాలున్నాయి.

పారిశ్రామికాభివృద్ధికి భారతదేశంలో వున్నన్ని సౌకర్యాలు అమెరికాలోకూడా లేవు.

"పారిశ్రామిక నిపుణుల అంచనాల ప్రకారం, ముఖ్యంగా రాయలసీమలో ఉక్కు పరిశ్రమ జయప్రదం కాగలదు.

"ఈ ఉక్కు పరిశ్రమాభివృద్ధికి కర్నూలులో ఇదివరకు ప్రారంభించబడింది. కాని, తగినంత బొగ్గు సప్లయివుండి వుంటే ఈ పరిశ్రమ విజయవంతమై వుండును.

"అనేకమైన పరిశ్రమలకు కంఠనాళంవంటి మాంగనీస్ బళ్ళారిజిల్లాలోని సాండూరులో దొరుకుతుంది.

"రాయలసీమలో అనేకం ఖనిజాలు లభిస్తాయి. ఇక్కడ సున్నరాయిలో పరిశ్రమలు స్థాపించవచ్చు. ఆస్‌బెస్టస్ ఉత్పత్తి అవుతుంది. వజ్రాలు దొరుకుతాయి. నూనె పరిశ్రమలు, రంగు పరిశ్రమలు కాగితంపరిశ్రమ, నూలువీత, బట్టలు నేయడం ఇవన్నీ యిక్కడ వృద్ధి పొందడానికి మహత్తర అవకాశాలున్నాయి.

"రాయలసీమలో పూసల దండలాగ పరిశ్రమలను స్థాపించి, రాయలసీమ ఖనిజసంపదలను వెలుతురులోకి తీసుకువచ్చామంటే, మన ఆకలిమంటలు, దౌర్భాగ్య పరిస్థితులు నశిస్తాయి.

"రాయలసీమలో క్షామపీడితులయిన పేద ప్రజానీకందాధా నివృత్తికి దేశంలోని భాగ్యవంతులందరూ తమ ఇనుప పెట్టెలు తెరిచి విరివిగా ఆహారం పెట్టాలి."

"తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణం ఇంతవరకు కాకపోవడానికి నింద ప్రభుత్వానిదే. ఒకే నాక జాతిగా ఆంధ్రులు తమ వ్యక్తిత్వాన్ని చాటుకోలేక పోవడం మూలానకూడా కొంత ఆంధ్రులమీదనూ వుంది.

"తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణమైతే రాయలసీమలో 10,00,000 ఎకరాలు సాగుబడి అవుతుంది. ఇటువంటి మహత్తర ఆనకట్ట నిర్మాణం గురించి శతాబ్దంనుంచి తర్జనభర్జన జరుగుతూవుంది.

"తుంగభద్రా ఆనకట్ట నిర్మాణానికి అవసరమైన యంత్రాదులలభ్యం అయేలోపుగా ప్రభుత్వం మిగతా యితర కార్యక్రమాన్నంతనూ ముగించాలి.

"రాయలసీమ క్షామబాధితులకోసం వివిధప్రాంతాలలో ప్రభుత్వం మూడుకోట్ల రూపాయలను కార్మికులకుఖర్చుపెట్టింది. కాని ఈ క్షామపీడిత కార్మికులచేత తుంగభద్రా ప్రాజెక్టుకు సంబంధించిన కాలువలు త్రవ్వించి వుండవలసింది. అన్నారు.

---

## సుందరయ్యకు సూటి ప్రశ్నలు

గుడివాడసభలో గందా!

ది 23-10-43 న తేదీ శనివారం నాడు గుడివాడ గాంధీ చౌకులో సాయంత్రము 6 గం. లకు ఒక బహిరంగసభ జరిగింది. దానిలో శ్రీ సుందరయ్యగారు ఉపన్యసించుటకుగాను లేచి రష్యా దేశాన్ని, దాని ప్రభుత్వ విధానాన్ని ప్రశంసిస్తూ పది నిమిషాలు మాట్లాడారు. యింతలో సభలోనుండి ఒకరు లేచి కొన్ని ప్రశ్నలకు సమాధాన మివ్వవలసినదని సుందరయ్యగారినికోరారు. అతడు పదిహేను ప్రశ్నలను సుందరయ్యగారి చేతికిచ్చారు. వాటి కతడు సమాధానముచెప్ప నిరాకరించారు. సభ్యులంతా ఉపన్యాసకుని, ప్రశ్నలకు జవాబు యివ్వవలసినది అని కోరారు. అందుకుకూడా అతడు అంగీకరించలేదు. దానిమీద "నీవు ప్రశ్నలకు జవాబు యివ్వకపోతే వాటిని మాకు యిచ్చెయ్యి" అని సభ్యులంతాకోరారు. దానికికూడా అతడంగీకరించకుండా తగని దురుసుతనంతో, తీవ్రమైన అహంకారంతో, "నేనీ ప్రశ్నలకు జవాబివ్వను ప్రశ్నలను తిరిగి యిచ్చి వెయ్యను" అని చెప్పివాటినన్నింటిని అంపివేశాడు. అంతట ఒక పెద్ద మనిషి ఆయనను యీ విధంగా అడిగారు. నీవిప్పుడు, ఈ ప్రశ్నలకు జవాబివ్వకపోతే మీ "ప్రజాశక్తి" పత్రికలోనైనా సమాధాన మిస్తారా అని దానికి ఈ చొప్పుదంటు ప్రశ్నలకు మేము జవాబిస్తామా అని సుందరయ్యగారు జవాబుయిచ్చారు. ఈ ప్రశ్నలకు ఉత్తర మివ్వవలసిందనికోరింది దార్శతగల పురప్రముఖులు బోయినఅయ్యప్పగారు, గుళ్లపల్లి వెంకట్రామయ్యగారు, కోగంటి రాజబాపయ్యగారు, లింగం వెంకట లక్ష్మణగారు, లింగం వెంకట శివుడుగారు. మొదలైనవారు—వీరు అనేక విధాల నచ్చి చెప్పిన సమాధానాలు యివ్వమని చెప్పినారు. దానికిన్ని వారు నిరాకరించారు. యింతలో సభలో గోలప్రారంభమయింది. "జాతీయ సంఘం లకు జై", "కమ్యూనిస్టుపార్టీ నశించుగాక" అని సభ్యులంతా నినాదాలు యిచ్చారు. ఉపన్యాసకుడు వేదిక దిగివెళ్లిపోయారు. ప్రజలంతా "కమ్యూనిస్టుపార్టీ నాయకుడే యింత కోపిష్ఠి వైతే, ఆపార్టీ అంతా యింతే అని బోధపరచుకొని ఉపన్యాసకుని నిరంకుశ ప్రవర్తనకు అసహ్యించుకొని ఎవరి యిళ్లకువారు వెళ్ళారు. —ఎ. వి.

---

## జాతీయ యువజన విద్యార్థి సంఘాలు

తెనాలి జాతీయవిద్యార్థిసంఘం.

తెనాలి పట్టణ జాతీయ విద్యార్థిసంఘ సభ్యులు 24 తేదీన జిల్లా ఆర్గనైజరు చక్రధర్ అధ్యక్షతన సమావేశమై నూతన సంవత్సర కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

టి. సాంబురెడ్డి కార్యదర్శిగను, వి. సుబ్బారావు సహాయ కార్యదర్శిగను, ఎ. రామయ్య కోశాధికారిగను యెన్నుకోబడ్డారు.

క్షామపీడితుల సహాయనిధి.

తెనాలి పట్టణ జాతీయ విద్యార్థి సంఘంవారు, క్షామపీడితుల సహాయనిధికి యింటింటా తిరిగి 40 మానికల బియ్యం, రు 19-3-0 లు రొక్కము వసూలు చేశారు. ఇదిగాక, 10 తేదీన ప్రదర్శించిన "సంస్కారణ" నాటకమువల్ల 211-10-0 లు వసూలయింది. ఖర్చులు రు 47-12-0 లు పోను. మిగిలిన దానిలో 80 రూ. బెంగాల్ (శ్యాంప్రసాద్‌కు) 100 రూ. సర్ విజయానగర్కి పంపారు.

* * *

గుడివాడలో జాతీయ యువజన ప్రచారం

జాతీయ యువజన సంఘం తరఫున 17 తేదీన నాగేశ్వరరావు పేటలో, 18 తేదీన గౌరీశంకరహాలులోను బహిరంగసభలు జరిగాయి. పామిరెడ్డి సుబ్బారావురెడ్డిగారి అధ్యక్షతన, సభలలో మైనేని, భూపతి గారలుపన్యసించారు.

20 తేదీన జనార్దనపురంలో జరిగిన సభలో మైనేని, భూపతి, సుబ్బారావురెడ్డిగారలుపన్యసించారు.

* * *

కాదంకి జాతీయ విద్యార్థి సంఘం

కాదంకి హైస్కూల్ జాతీయ విద్యార్థి సంఘం జనరల్ బాడీ మీటింగు కె. భోగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో జి. యల్. నరసింహారావు జాతీయ విద్యార్థుల ఆశయాలనుగూర్చి, కమ్యూనిస్టుల విజస్వరూపం గూర్చిమాట్లాడారు. జిల్లా మహాసభకు 20 మంది ప్రతినిధుల పంపబడు నిశ్చయించుకున్నారు. కార్యదర్శి నివేదికతో సమావేశం ముగిసింది.

# గ్రామసీమలు

## దర్శి వార్తలు

దొర్నిదాటినవచ్చిన జిల్లాబోర్డువారు దంతలూరు ఆసుపత్రి శాశ్వతంగా ఎత్తేసి పుణ్యం గట్టుకున్నారు. కుంగుచేరును తెగ్గొక్కే పీడ పురుగులు, ఖాళకోటకి అత్రయ,ఆహారన్నిచ్చేలివృత్తిప్రయోజనంతో పనేమి

* * *

ఉర్లగడ్డ దర్శ్యల కోసం శాలేదార్ల నేడినించుకొని తినే ఆకబంధోద్యోగి ఎవరయ్యా ? —ఓ. వి.

## కొడవలూరు

మాతృశ్రీ వెంకమ్మగారి జన్మదినోత్సవం గత 1 తేది వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం జరిగిన సభలో నేలనూతల సుబ్బరామయ్యగారు వెంకమ్మ జీవితచరిత్రను గూర్చి ఉపన్యసించిరి.

-పౌరుడు.

## కోట-బస్ ప్రయాణం.

గత 2 తేది వాలిరెడ్డిపాళెం బస్సులో కోటవద్ద ఎక్కిన 50 మందిలో నేనొకడ్ని. డబ్బు ఆదిలో వసూలుజేసినా టిక్కెట్లివ్వలేదు. వెంగోరు మిట్టలకు బస్ వచ్చింది. అందర్ని దింపారు. గూడూరు రు 1-8-0 లు, నెల్లూర్కు 2-0-0 లు యివ్వాలె అన్నారు. ఉన్నవారు ఏడుస్తూ యిచ్చారు, లేనివారు ఏడుస్తూ నిలబడ్డారు. ఈపద్ధతి అందరికీలేదు. వెనక ప్రాయశ్చిత్తకాండ జరిపిన గండవరం సుబ్బారెడ్డి కుటుంబానికి మాత్రం రు 0-10-0 ల రేటేను. ఏదైనా ఎక్కేటప్పుడేవుండాలె. సగందారిలోనా యీ లోపరి విధానం? మాకు మరేదిక్కు లేదనుకో. బస్ ఓనర్లయినా యీ దుండగం విచారించకుంటే ప్రయాణీకుల గతేమంది ? —ఒక విద్యార్థి.

## ముప్పవరం - హరనాథ్ ప్రభావం.

మొక్కున్నది నా బిడ్డకు హరినాథ్ పేరు పెట్టాలని నా భార్య. సూర్యప్రకాశరావు అనేనామకరణం నాది. ఈ మధ్య బిడ్డకు చాలా ప్రమాద పరిస్థితి వచ్చింది. అరగంటలో ఏ వైద్యసహాయం లేకుండా నెమ్మదిస్తే అట్లే హరనాథ్ పేరు పెట్టుకుంటామని నేనుగూడ మొక్కున్నాను. బిడ్డ ఆశ్చర్యంగా తేరుకున్నాడు. "హరగోపాల్" అని పేరుమార్చాను. చివరకు నాదార్యమాచెల్లింది. పి.యం. వెంకటేశ్వర్లు.

## నెల్లూరు జిల్లా టీచరు మేనేజర్లసభ.

పైనట డి. యి. ఓ. గారి అధ్యక్షతక్రింద నవంబరు 7 తేది నెల్లూరులో జరుగును. యాదటి వెంకట్రావుపంతులు సభను ఉపక్రమింతురు. వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్‌గారు "ప్రారంభవిద్య - టీచరు మేనేజరు" అను విషయముపై ఉపన్యసింతురు.

—సోమయాజుల వెంకటశేషయ్య.

## కలువాయి రైతుల గోడు

సట్ట పీటగించిపి - సన్న వరిని ముంచ
సరుముగట్టి నిరిచి - నాడవార !
చెఱువులేని మేలు - చేతసీచేతగా
దాక్కా ? తెలియజెప్పు - మోయిజంద.

చిత్తకార్తెగారి మహాత్మ్యంతో మా చెరువు తూర్పు కలుజు 180 అడుగులు, పడమర కలుజు 120 అడుగులు జమాయించి పారుతున్నది. తూర్పు కలుజు పరదవల్ల 200 యకరాల మొలగొల్కు పైరు పాశపోతున్నది. కార్తె కొక జల్లుబడినా యీ కలుజువరద యిక 3 మాసాలకుగాని తగ్గదు. పైరు యమలోకంలో వుంటుంది. ఈ గ్రోమోర్‌ఫుడ్ దినాలలో 200 పుట్ల గింజలు ఏట్లో బోసినట్లు. ప్రతు త్వాధికార్లు కళ్ల తెరిచి యీ ఉపద్రవాన్ని తప్పించ బూనుకొంటే దారివుంది. ఉత్తగ్రోమోర్‌ఫుడ్ ఉపన్యాసములేగాని కార్యసాధకులేరీ ? -ఒకరైతు.

## నాయుడుపేట వార్తలు.

ఓ. అధికారీ ! పట్టాలు ఉచితంగా ఇట్వాడాచేయ వలసివుండగా, రైతులవద్ద ఒక్కరూపాయవంతున గుంజుతున్నావటనే. జాగ్రత్త !! ఏ పేదపురుగైనా రైతువృక్షంమీదనేనా చెల్లాటం !

* * *

యాకసిరిపిర్యా తహసీల్‌దార్ నాయుడుపేటలో వస్తావేసి కూర్చొనేదిన్నీ ఎక్కడనుంచైనా కడైపుల్లలు అమ్ముకొనేవారువస్తే అందులో మగవాళ్ళ జోలికి పోకుండా అనాథలను క్షీణంపట్టుకొని నానా యమయాతనబెట్టి వారివద్ద గుంజేదిన్నీ, యిదీ వీరి వృత్తి : యీమధ్య అట్లనే మగవాళ్ల జోలికిపోకుండా అచ్చమ్మ, వెంకటమ్మ అనే వారి కడైలు తాలూకా ఆఫీసులో పడవేయించుకొని పావలా పీక్కొని వదిలిపెట్టారట. తమ అడివిలో తెస్తుంటే అడివిలో పట్టుకోవాలెగాని యీ దారిదోపిడి విధానమేమిటి? యీ పావలాలు ఎవ్వేటుచిలాకు జమ వస్తున్నవో, స్వంతకరువులో జీర్ణమౌతున్నవో దేముడికెరుక? ఏప్రక్కజూచినా పీ డి త ప్ర జ ల కడుపుమీద వేటాడే దుండగమే? —ఒక విలేఖరి.

## ఓజిలిలో నల్లమ్మవారు.

స్ఫోటకందాడ ఎక్కువగావుంది. 20 మందిదాకా యీ అమ్మవారికి ఆహూతి అయినట్లు తెలుస్తుంది. పాపం ! ఓజిలి పిచ్చిరెడ్డిగారికి యీ ముసలి ముప్పందాన కొడుకు, కుమార్తె యిద్దరు యీ మారి వాతబడ్డారు. అల్లుడు గంగిరెడ్డికిగూడా యీ స్ఫోటకం సోకింది.

హెల్తు డిపార్టుమెంటు నిద్రపోతున్నది. ప్రైవేటు గోయిందయ్యా, యీలాంటి వాటిల్లోనైనా యింత పుణ్యంకట్టుకోరాదా? —అప్రాంతీయుడు.

## చిన చెఱుకూరు

గాంధి జయంతి:— 2 తేది వేమారెడ్డి రామారాఘవరెడ్డిగారి గృహమున శ్రీ గాంధి జయంతి జరిగినది. ఆ సందర్భమున 50 మంది హరిజన దాలురకు షర్టీలు, చొక్కాలు కుట్టించిరి. హరిజనులందరికి సమారాధన జేసిరి. ఆ రాత్రి సంగీత విద్వాన్ కురుగంటి రాఘవరెడ్డి భాగవతార్‌గారి హరికథా కాలక్షేపము జరిగినది. —ఓ. వి.

## సూళూరుపేట డాక్టరు

మన్నారు పోలూరులో గత 25 తేది జరిగిన వ్యక్తుల కొట్లాటలో పల్లూరు రామయ్యకు ముక్కుమీద దెబ్బ, రుధిర ప్రవాహం, శ్వాసగూడ ఆడని స్థితి. ఈ పరిస్థితిలో నదీ ప్రవాహం దాటుకొని రాత్రి 11 గం. లకు ఆసుపత్రిచేరి డాక్టరును ఎంత పిలిచినా రాలేదు. చతుర్ముఖ వేదపారాయణం ఆయన విధ్యుక్తాన్ని విస్మరింపజేసింది. ఎంతప్రమాదమని మొత్తుకున్నా కదలలేదు. గత్యంతరం లేక ఆరోగిని తిరుగా ఆ అర్ధరాత్రిలో మన్నారు పోలూరు వేసుక పోయినారు.

ఇవేనండి ! ప్రజాసౌకర్యార్థంబెట్టిన ఆసుపత్రులు ! వీరేనండి ! ప్రాణాన్ని రక్షించే వైద్యాచార్యులు ! ఇట్టి డాక్టర్ల విషయంలో పై యధికార్ల చర్య యిచ్చుకోవడం అవసరం గదా ! —ఓ. వి.

## నాయుడుపేట ఆసుపత్రి

ప్రజల కుపకరించని యీ యాసుపత్రి ఉంటే ఏమి? లేకపోతేఏమి ?

గత 24 తేదినాడు బిడ్డకు వాయువు కన్పించి ఆసుపత్రికి తీసుకి వెళ్లాను. డాక్టరువారు పరీక్షించి దీనికి పనికివచ్చే మందులు మావద్దలేవు. దేవతా వెంకు రామయ్యవద్ద ఉన్నవి. అవితెస్తే చికిత్స చేస్తానన్నాడు. అప్పుడు తత్కాలానికేదో వ్రాసిచ్చాడు. ఆ చీటితో కాంపౌండరును దర్శిస్తిని. ఆయన మకర చిక్కులుబెట్టి నాడుంపబెంపాడు. దీనిమూల కారణం కనుక్కోలేని దాంచముణ్ణి అయినందున కారణం తెలుసుకో లేకపోయినాను.

ఆసుపత్రి అంటే పేదసాదకు ఉపయోగపడే సంస్థ అని నాదుర్భ్రమ ఈనాటితో తొలగిపోయింది. సరియైన మందులు లేనప్పుడు ఎందుకంటి ఇంతస్థాపన బరించి వృథా ఖర్చుచేయడం? హాయిగా మూసివేసివుంటే మాలోటి పేదలకు తెలిసినట్లుండేది.

చివరకు నా బిడ్డకు ఆయుర్వేద వైద్యమే దిక్కయింది లెండి. ఈలావుంది ఆసుపత్రి సౌకర్యము.

—వి. తిరువేంగడం.

## స్ఫోటకానికి మందు

### నూటికి 99 కేసులు గ్యారంటీ

గ్రామాల్లో స్ఫోటకం విపరీతంగా వుంటున్నది. కొన్ని గ్రామాలలో మరణాలుగూడా తటస్థిస్తున్నవి.

ఈ క్రింద చెప్పబోవు మందును వాడిన యెడల నూటికి 99 కేసులు తప్పకుండా పరితమిచ్చి తీరును.

మన ప్రాచీనులు మణిమంత్రౌషధాలను గోప్యంగావుంచాలన్నారు. ఎందుకంటె ? గురి ఎక్కువగా వుంచి ఎక్కువ ఫలితాన్ని పొందడానికి ఆస్కారముంటుంది గనక.

ఇప్పుడు మనం అంతా బహిరంగం చెయ్యాలనే రకం. ఫలితమేమోకాన్యమైపోతున్నది. ఇందుకు నా అనుభవం చెప్తాను వినండి :

ఈ స్ఫోటకంమందు లోగడ ఒకమాటు పత్రికలో ప్రకటించాను. కాని ఒక్క ప్రాణిగూడ దాన్ని వాడి చూచిన పాపానపోలేదు. తర్వాత గోప్యంగావుంచి నన్నుకోరినవారికి మాత్రం తెలుపుతున్నాను. అమోఘంగా ఉపకరిస్తున్నది. నేనుస్వయంగా వాడిన కేసులలో నూటికి నూరుమందికి గుణమిచ్చింది. మనం వాడడంలో పొరపాటుగాని మందులోపం ఏమాత్రం లేదు. అయినా యీ పర్యాయం బహిరంగంగా ప్రకటించి చూస్తాం ఎంతవరకు ఉపకరిస్తదోననే ఆశతో బహిరంగ పరుస్తున్నాను. దీన్ని రామూ, ఇతరులు సద్వినియోగం చేసుకొని తగినఫలితాన్ని పొందురాదని ఆశిస్తున్నాను.

మందు

| | | | |
|---|---|---|---|
| 1 | శాకరాకు రసం | .... | 2 ఔన్సులు |
| 2 | చిట్టాముదం లేక వంటాముదం | } .... | 2 ఔన్సులు |
| 3 | పసుపు పొడి | .... | 1 ఫలం |
| 4 | నూరిన ఉప్పు | .... | 1 ఫలం |

ఇవి కలిపి ఒక మోతాదు యివ్వవలెను. మనిషి తత్వాన్నిబట్టి, వయస్సునుబట్టి తగ్గించవచ్చును. ఆకు రసము, ఆముదము 1 ఔన్సు మొదలు రెండు ఔన్సులవరకు ఉంచవచ్చును.

జ్వరం వచ్చింది మొదలు, మచ్చు జూపేలోపల ఎంత త్వరగా వాడితే అంతగుణ మిస్తుంది. మచ్చు జూపిన తర్వాత ఉపయోగంలేదు. జ్వరం వస్తుంతగనే యిస్తే ఆసలేపోయదు. ఆలస్యమయ్యే కొద్ది దానికి తగిన ఫలితాన్ని మాత్రమే యిస్తుంది. ఏ జ్వరమైనా పరవాలేదు.

మందుయిచ్చిన తర్వాత బాగా విరేచన మౌతుంది. ఒక్కొకరికి వాంతిగూడ ఔతుంది. ఎంత విరేచనమైతే అంత గుణం. మందు ఒకపూట యిస్తేనే చాలు. మళ్లీమళ్లీ యివ్వనక్కరలేదు. ఒకవేళమందు వెంటనే వమనమైపోయి, లోపల యుండనియెడల ఆరోజు తప్పించి మరురోజుకొక మోతాదుఇవ్వవలెను. మందు లోపల యుండినయెడల మళ్లీ యివ్వనక్కరలేదు.

స్ఫోటకం పూర్తోకే వున్నప్పుడు, ఇంట్లోవున్నప్పుడు, కొద్దిరసములో ఒక మోతాదు తీసుకుంటే అన లేరాదు. దానివల్ల ప్రమాదమేమీలేదు.

ఇంకేమైనా వివరాలు కావలిస్తే తర్వాతవ్రాస్తాను.

జమీన్‌రైతు } నెల్లూరు } నెల్లూరు వెంకట్రామానాయుడు.

---

### బోషి మునాకు తిలోదకాలు

నేను ఒక సంవత్సరమునుంచి కమ్యూనిస్టుపార్టీ మెంబరుగా యున్నాను. కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతం అనుసరిస్తూ ఉన్న పాలసీ వలన, అనుసరించే పద్ధతివల్ల చాలాకాలో అనేక తగాదాలు కలిగి, ఐక్యతా విచ్ఛిన్నము వ్యాప్తి జెందినదని, నా అనుభవమువలన తెలుసుకొన్నాను. నేను కమ్యూనిజాన్ని ద్వేషించను కాని కమ్యూనిస్టు సిద్ధాంతములు వ్యక్తుల లాభము కొరకు ఉపయోగపడుటను విచారిస్తూ వున్నాను. కళ్యాణజమున జాతీయ ఐక్యతా ప్రాధాన్యత దృష్టిలో నుంచుకొని దేశక్షేమాన్ని గమనించి నేను కమ్యూనిస్టుపార్టీ ప్రాథమిక సభ్యత్వమునకు రాజీనామా యిచ్చుచున్నాను.

దమ్మాలపాటి వెంకటప్పయ్యగారు
కంచికచర్ల (కృష్ణాజిల్లా)


**కాశ్మీర్**
అన్నిదగ్గులు,ఉబ్బసము
ఆయాసముకు
క్షీరసముద్రం,రాజమండ్రి

**ప్రకటన**

దొషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడా కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు అనేకులుగ యిచ్చుచున్న రెండు అణాల కమీషనుగూడ తగ్గించుటయైనది. కావున యీవిషయము అందరకును తెలియపర్చుట మయినది.

ఇట్లు,
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి.
అడ్రసు : డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి : (M. S. M. RY.)



శిశుయకృతోదరముకు మందు
బిడ్డల కడుపులలో బిళ్లలను ఏస్థితిలోనైనను నిశ్చయముగ 3 సెలలలోపల మామందులు కుదుర్చును
వివరములకు ఏ.వేపయ్యశాయుడి ...
గూడూరు, నెల్లూరు

**పక్షవాతమునకు-**
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆన్నాళ్ళ రాధనుండి మిమ్ముల వెనుస్తులచేయును. పిగులు పడనవసరంలేదు. వారం మందు రు 5-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

**గనో - అరిపటి**
గనోరియావంటి రోగములవారి పాలిటికిది సంజీవివంటిది. అపూర్వమైన దేశీయ మూలికలతోను, వంగం, శిలాజిత్, కర్పూరం మొదలగు వస్తువులతో తయారుచేసినది. అతినమ్మకమైన మందని హామీ యివ్వగలము.
సోల్‌ఏజెంటు:
బి. ఎస్. రంజన్ అండ్ కో.,
పో. బా. 1228, మద్రాసు.

ధాతుపుష్టియు, శక్తివర్ధకము
**మదనమంజరి**
ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్నస్ఖలనము వీటికి అత్యుత్తమమైన గుణమును ఇచ్చును. ఇది రక్తమును,వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్తఉత్సాహం కల్గించును. వెల డబ్బి రు 1.
రమణవిలాసిని మాత్ర
దాంపత్యశక్తిని వృద్ధిచేసి, బంధకమునను, స్త్రీలను వివాహజీవితములోని సౌఖ్యమును పంచిల్ల చేయుచున్నవి. డబ్బి రు. 1.
మదనమంజరిఫార్మసి. 181 తైనాంపేట,మద్రాసు
నెల్లూరు ఏజెన్టు- ఫార్మసి, ట్రంకురోడ్డు
కావలి : ఓరియంటల్ స్టోర్సు.

## లైసెన్సులేని వర్తకుల కేసులు.

### నాయుడుపేట కేసు

ఉటవాని వెంకయ్య అను నాయుడుపేట ధాన్యం వర్తకుడు, ధాన్యపు కంట్రోలు ఆర్డర్ క్రింద లైసెన్సులేకుండా ధాన్యం వ్యాపారం చేసినందుకు గూడూరు జాయింటు మేజస్ట్రేటువారి కోర్టులో సూళూరుపేట తహశీలుదారుగారు కేసుపెట్టగా, ముద్దాయి నేరస్థుడనికోర్టువారు రు 500-లు, జరిమానావిధించిరి. ముద్దాయి అప్పీలుచేయగా నెల్లూరు సెషన్సు జడ్జీగారు తీర్పులో, ముద్దాయి వ్యాపారంపెట్టినరోజే లైసెన్సుకు దరఖాస్తు పెట్టినను క్రొత్త వ్యాపారస్తుడైనందున ధాన్యం కంట్రోలు ఆఫీసరు లైసెన్సు యివ్వ నిరాకరించినాడనియు, అట్లు క్రొత్త వ్యాపారస్థుడు అని లైసెన్సు యివ్వక నిరాకరించుటకు గవర్నమెంటు వారికి అధికారం లేదనియు, దరఖాస్తు పెట్టిన వారందరికి లైసెన్సు యిచ్చితీరవలెనే గాని తమ యిష్ట ప్రకారం కొందరికి యిచ్చి కొందరకు యివ్వకుండుటకు సర్కారువారికి అధికారం లేదనియు; దరఖాస్తు పెట్టిన పిమ్మట లైసెన్సు యివ్వక నిరాకరించిన, అట్టి నిరాకరణ. లేని అధికారాన్ని ప్రభుత్వము చలాయించుట కాబట్టి—లా (Law) కు విరుద్ధమనియు; అట్టి నిరాకరణను ధిక్కరించి వ్యాపారం చేసినను అది నేరంకాదనియు; పైగా యీ కేసులో ముద్దాయిపైన నేరమారోపణచేసిన తహశీల్దారే ముద్దాయికి లైసెన్సులేదని తెలిసియు ముద్దాయి ధాన్యం ఒకరికపుటికి అమ్మకము చేయుటకు కారణభూతుడైనాడనియు చెప్పుచూ, ముద్దాయి (అప్పెలంటు) నేరస్తుడు కాదని జుల్మానా రద్దుచేసిరి. అప్పెలెంటు తరపున A. అక్కిరాజుగారు వాదనచేసిరి. పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డిగారు సహాయకులు.

### ఉదయగిరి అప్పీలు

లైసెన్సు లేకుండా ధాన్యం వ్యాపారముచేసినాడను నేరముమీద కావలి సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారి వలన రూ 150 లు జుల్మానా విధింపబడిన పువ్వాడ పుల్లయ్యశెట్టిగారి అపీలును అంగీకరించుచు, సెషన్సు జడ్జీగారు ఈ విధముగా తీర్పుచెప్పిరి.

లైసెన్సులేనిదే 20 మణుగులకు మించి టోకు వ్యాపారం చేయగూడదని ఆహార ధాన్యం కంట్రోలు ఆర్డరులో కావింపబడియున్నది.

ఈ కేసులో ప్రాసిక్యూషను తరపున చెప్పబడిన సాక్ష్యమునుబట్టి 36 మూటల ధాన్యం వశపరచుకొనబడినదని తేలినది. కాని అటుల వశపరచుకొనబడిన 36 మూటల బరువు 20 మణుగుల కంటె ఎక్కువయని రుజువుచేయలేదు. ప్రాసిక్యూషను తరపు మొదటి సాక్షి 9½ మూటల బరువు 20 మణుగులని చెప్పినాడు. కాని వశపుచుకొనబడిన మూటలన్నియు. ప్రాసిక్యూషను తరపు ఒకటవ సాక్షి ఉదాహరణంగా చెప్పిన మూటలన్ని. ఒకే బరువనే విషయముగాని లేక ధాన్యము స్టాకు చేయబడే బస్తాలన్ని ఒకే తూకముగలవనిగాని ప్రాసిక్యూషను రుజువుచేయలేదు. ధాన్యము మూటలు ఒకే బరువులో కూడినవని చెప్పుటకు వీలులేదు. అప్పెల్లెంటు నుండి స్వాధీనపరచుకొనబడిన ధాన్యం 20 మణుగులకంటె హెచ్చని ప్రాసిక్యూషను రుజువు చేయలేదు. కావున ముద్దాయిపైన విధింపబడిన జుల్మానా త్రోసి వేయబడినది. అప్పెల్లెంటు వకీలు శ్రీ ముంగమూరు విశ్వనాథరావుగారు.

## నాటక ప్రదర్శనాలు

రాజమండ్రిలో :—ఇక్కడ గత 17 తేదీ ప్రదర్శింపబడిన ఉద్యోగ విజయము నాటకమును గురించి మా సోదరులకు ఏమీ తెలియదు. ప్రేక్షక మహాశయులు, చదివరులు మమ్ములను అన్యథా భావింపకుందురు గాక.

తెనాలి 27-10-43 } —పులిపాటి సోదరులు.

ఈ "ఏమీ తెలియని సోదరులు, ప్రేక్షకులా, నటకులా ? —సంపాదకుడు

కావలి తులాభారం :—చిత్రరాక సమ్మేళన వారు 28 తేదీ—తులాభారం ప్రదర్శించారు. ఇది వీధి భాగవతాన్ని తలదన్నింది. టికీ పాటలుపిన తృప్తి పడి యింట్లకు వెళ్లాము. ఇంతే ! —ప్రేక్షకుడు.

## ఆరోగ్య సూత్రములు

యస్. శ్రీహరి నాయుడు

జీర్ణేము, కానుగ, చండ్ర, ఉత్తరేణి మున్నగునవి దంత ధావనమునకు శ్రేష్ఠము.

* * *

నడచు నపుడు పాదరక్షలు, గొడుగు, ధరించుట వలన నేత్ర, శుక్ర, రక్షణము. శరీరకాంతి చెడదు.

* * *

ఉష్ణోదకముచే కంఠ స్నానమును, శీతోదకముచే శిర స్నానమును చేయుట ఆరోగ్యకరము.

* * *

ఋతుకాలమున గోళ్లుదీయుట, యేడ్చుట, తలదువ్వుకొనుట, కాటుక, బొట్టు, అలంకరణములు స్త్రీకి పొత్తుగా కూడనివి.

* * *

పాడుబడ్డ బావి, స్మశానము, రాగిచెట్టు, దేవాలయం, నాలుగుదార్లు కలయుచోటు, త్రికాం, అర్ధ రాత్రి కాలములయందు పాము కరచినచో జీవించుట దుర్లభము.

* * *

అర్ఘము జారుటవలన శుభము. శాంతి, పుష్టి. ఆయుస్సు, బలముగలును.

(ఈలాంటి సామాన్య సూత్రములకంటే క్రమపడి విశేష సూత్రముల నన్వేషించి ప్రకటించుట అత్యవసరము. —సంపాదకుడు).

## స్టాండరుగుడ్డ ధరలు.

| నెం | గుడ్డ రకం | వెడల్పు | ధర |
|---|---|---|---|
| 14 | పొక్కాగుడ్డ | 43 | 0-10- 1 |
| .. | .. | 35 | 0- 8- 3 |
| .. | .. | 28 | 0- 6- 5 |
| .. | డ్రిల్లు | 29½ | 0- 9-10 |
| 20 | పొక్కాగుడ్డ | 54 | 0-10- 4 |
| .. | .. | 49 | 0- 9- 5 |
| 20 | పొక్కాగుడ్డ | 43 | 0- 8- 3 |
| .. | .. | 35 | 0- 6- 9 |
| .. | .. | 27 | 0- 5- 3 |
| 20 | 1/8 అంచు ధోవతులు | 49 | 10గ/4 కు 1- 8- 3 |
| .. | .. | 49 | 9గ/4 కు 1- 6- 9 |
| .. | .. | .. | 8గ/4 కు 1- 3- 3 |
| .. | 3/8 అంచు ధోవతులు | .. | 10/గ4 కు 1- 8- 9 |
| | .. | .. | 9గ/4 కు 1- 7- 3 |
| | .. | .. | 8గ/3 కు 1- 3- 9 |
| .. | 1 అం. అంచు చీరెలు. | 44 | 8గ/1 కి 4-10- 0 |
| .. | .. | 44 | 4- 1- 0 |

## పత్రిక చదవని ప్రబుద్ధుడు

(రెండవపేజీ కొరవ)

దబ్బు వస్తున్నదా, లేదా అనుమాట అటుంచినా, పరప్రభుత్వం చేయదగిన పనులన్నింటినీ వీరు చేస్తూండటం, పరుల్ని సర్క్యులర్లో లాయలిస్టుల లిస్టులో వీరి పార్టీపేరు ఉదహరించబడటం యెట్లా జరిగివుంటాయి ? సామ్రాజ్య చెలిమి మహాత్మ్యమును మరుగుపరచటం యెలా సాధ్యమౌతుంది ?

ఇక పోతే మరొకవిషయంలో పత్రికలను సరిగా చదువుకోని, బాగా అర్థంచేసుకోమని, తనకు అర్థం గాకపోతే యెవరిచేతనైనా అర్థం చెప్పించుకోమని కామ్రేడ్ చంద్రంకు సలహాయివ్వక తప్పటంలేదు.

27.8.43 జమీన్‌రైతులోని మా లండంటూ వ్రాస్తూ "కమ్యూనిస్టునాయకులు చెప్పిన మాటలు విశ్వసించినందుకు, అనుచరునికి పట్టిన దుర్గతి చూచారా ? ఈ ఒక్కరిగురుపులు అర్థంచేస్తారా?" అని బెదిరించుటూ వ్రాయబడిందట ?

వజీపక్రవర్తి జానిసిగురించి వ్రాస్తూ "కొందరు రాజకీయ జీవితంమారివాండ్లి జీవనానికి యే పాపమెరుంగని యువకులు బలిగావటం మహా ఘోరం" అనేమాటలు బెదిరింపులుగా అర్థమయినాయి కాబోలు కామ్రేడ్ చంద్రంకు ?

వ్యాసమునంతటినీ సమగ్రంగా చదువునుని, దాని భావం అర్థంచేసుకోకనే విమర్శకు బూనుకున్న చంద్రం అమాయకత్వానికి విచారపడు తున్నాము.

### బుచ్చి అనుపత్రి

ఓ కాంపౌండరుగారూ ! మీరు ఆసుపత్రికి వచ్చే ప్రతివాడివద్ద చేతులుజాపటం మానుకోలేవా ? వారకేయమంటావా ? —శేషయ్య.

### కోట పోలూరు

రోడ్డు దుస్థితి :—రోడ్డుమును అటు యిటూ కొంతదూరం మెటల్ వేయకుండా వక సం॥ నిల్చి, రోడ్డును చెరింగుకుగాను మొరటుగోడలకు అనా ఒక కాల్వ లొవ్వించినారు అసిస్టాంటుయింజనీయరుగారు.

ఈ వర్షానికి అకాల్వ ఇంతంతై రెండోరి గుమ్మడికాయంత అయి, మరొక పుర్వకాల్వ సృష్టి అయింది. రహదారి బంద్తైపోతున్నది. అటు యిటు సాగడంలేదు.

జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు వెంటనే తోర్యం కలిగించుకొని తగుచర్యలుచ్చుకొనవ ప్రార్థన.

—అనూరివాసి.

### కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు దావా నెం. 222/1943.

కాటం నరసమ్మ — వాది.

1. యీపూర అంతమ్మ
2. నండూరి శేషమ్మ } ప్రతివాదులు.

ఋణదాతలకు అందర్కి యిందువల్ల తెలియ జేయునది ఏమనగా:—

2 వ ప్రతివాది 1 వ ప్రతివాదివద్ద లోకులదాకేలుతీర్చుకొనుటకుగాను రు 600-0-0 (ఆరువందలు) అప్పు తీసుకొన్నట్లు కల్పనచేశి తే 1-10-1941 దిన 1 వ ప్రతివాది పేరటికి 2 వ ప్రతివాది వ్రాయించి యిచ్చిన అస్వాధీన ఆయకం దస్తావేజు ప్రతిఫలరహితమైనదనియు, దాయాధి అనియు, ఋణదాతం బాకీకు ఆయిపోజు లేకుండా చేయగలందులకుగాను వ్రాయిబ్బడినదనియు, దానిని రద్దుపరచి వాది చేయించిన జప్తిని ఆయకమునకు లోబడకుండా (Free of Mortgage) గా ఖాయము చేయవలసినదిగాకోరి ఋణదాతల అందరితరపున వాది యీ దావా చేశియున్నది. గనుక ఋణదాతలకు ఎవరికి అయినా ఆక్షేపణలున్నయెడల తే 30-11-1943 దీ పుదయం 11 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల అందరితరపున యీ దావాను చేసినట్లు కోర్టువారు పుర్తురపు చేసెదరు.

కనిగిరి 27-10-43 } చీమకుర్తి వెంకటసుబ్బయ్యగు ప్ర. వాది అడ్వకేటు.


**నెల్లూరు పర్మనెంట్ ఫండ్ లిమిటెడ్.,**

ఇండ్లమీద అప్పులివ్వబడును.

నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, కావలి, గ్రామములలోని యిండ్ల ఆయకంమీద అప్పులివ్వబడును. కావలసినవారు వివరములు ఆఫీసు జరుగుకాలములో తెలుసుకోవచ్చును.

నెల్లూరు 6-10-43 } బి. ఆదిశేషయ్య, సెక్రటరి.

**MOTOR CAR**

*For Sale.*

Apply to :

*K. Ramanatham*

Trunk Road,

NELLORE.



**డోంగ్రేగారి బాలామృతము**

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

ఈశ్వర్సు రత్నపురుష లేహ్యం బలము,యౌవనముకు (అన్నిషాపులలోను)

కాకర్ల కామాక్షియ్యగారి

**పక్షవాత నివారిణీ డిపో.**

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, రుద్రవాతం, పిచ్చి, ఉమ్మెత్తలను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షియ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7-0-0.

ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,

నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

రామకృష్ణా మిల్సు

**స్వదేశీ స్టోర్సు**

ధరలు పూర్తిగా తగ్గించాము.

నవనాగరికతననుసరించి బనారస్ - బెంగుళూరు పట్టుచీరెలు, సరిగెవస్త్రాలు, పిల్లలుడాయిలు, కొత్తరకం చీరెలు, సిల్కుజాకెట్లు - షర్టింగులు, కోటింగులు, కోరినవన్నీ ఒకే వెలకు యిచ్చెదము. స్టాకుఅయిపోతూవున్నది. ఇప్పుడుండే సొగసైనగుడ్డలు యిక లభ్యపడవేమో ! త్వరపడండి.

ట్రంకురోడ్డు, నెల్లూరు. —రాయపరెడ్డు జనార్దనం.


Printer, Publisher & Editor N. V. RAMA NAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore (S. I.)

# రాజకీయ విభేదాలున్నంత మాత్రాన దుష్ప్రచారం తగునా?

## "అధికారవర్గ అనుగ్రహప్రాప్తికై పాటుబడే కమ్యూనిస్టు విద్యార్థి ఫెడరేషన్ ఆరోపణలకు జాతీయవిద్యార్థి సంఘం హెచ్చరిక"

పులవర్తి వేంకట మార్తాండ భీమశంకరం
ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి సంఘ ప్రధానకార్యదర్శి.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను కార్యదర్శి తమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు "విప్లవాభి వందనములతో" గుంటూరునుండి ప్రచురించిన 10–10–43 వ తేదీగల "కరపత్రము 8" ఒక మిత్రునివలన నాకు నేడే అందినది. ఆ కరపత్రమునందు శ్రీ సత్యనారాయణగారు ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శిని నగు నన్నును, సహాయ కార్యదర్శులైన శ్రీ విప్పర్ల వేంకటేశ్వర్లుగారిని, మరియు శ్రీ మైనేని రామకోటయ్య, దూపాటి కోటేశ్వరరావుగార్లను గురించియు సత్యేతర విషయము లనేకములను వ్రాసినారు. మమ్ములనుగూర్చి తమ కరపత్రము నగిము సంపినప్పుడు ఆ కరపత్రమును సరాసరి మాకు అందజేయవలసిన బాధ్యతవారియందు గలదు. ప్రచురణ వ్యాప్తినంతగాలేని యీ కరపత్రము మాకు వారు అందజేయనిచో అందలి విషయములు మాకు తెలియుటయు, ఆ విషయములలో మాకు బాధ్యతయున్నంతవరకు మేము సమాధానము చెప్పుటయు యెట్లు పొసగగలదని వారూహించిరో నాకు తెలియుటలేదు. బహుశః మమ్ములను గురించి వారు వ్రాసిన యసత్యములు మాకు తెలియకనే యుండవలయు నని కాబోలు! అవి మాకు తెలియకుండుటచే వానికి మేము సమాధానము వ్రాయుట సంభవింపదు గావున వాటిని సత్యములనియే కొంత మందినైనను నమ్మింపవచ్చునని వారూహించి నట్లు స్పష్టపడుచున్నది. ఏమైననేమి? కరపత్రము నాచేతికి వచ్చినది. కాని యికమీదనైనను వీరు మమ్ములనుగూర్చి యేదైన వ్రాయబూనినచో ఆ వ్రాతను మాకందజేయుట ముఖ్యావసరమను మర్యాదమార్గమునైనను వారు నేర్చుకొనవలసి యున్నది.

## అసత్యాలు

ఇక విషయమునకు వచ్చెదము. కరపత్రమునందలి విషయములా! అసత్యములు; వ్రాసిన విధానమా! మర్యాద తెలిగిన సంఘ సేవకుడు అవలంబింపవలసినదిగాదు. అంతియ కాదు! ఆ వ్రాతలు భారత జాతీయ హృదయమునుగాని, ఆంధ్రుల నిష్కళంక తత్వమునుగాని ప్రతిబింబింపజేయజాలవు.

కరపత్రము తొలిభాగమునందు తామును, తమ సంఘమును దేశీయ మహాజనసభయొక్క అడుగుజాడలలో నడచుచున్నట్లు లోకమును నమ్మింపవలెనని సత్యనారాయణమూర్తిగారు ప్రయత్నించిరి. దలి సత్యాసత్యములనుగూర్చి యిచ్చట వ్రాయ తావుజాలదు. ఇచ్చట ఆయన, నన్ను ర్చియు, తక్కుంగలవారిని గురించియు సిన యసత్యములకు మాత్రమే సమాధానము ప్పుచున్నాను. నేనును, నా సహాయ కార్యదర్శియు, రామకోటయ్య, కోటేశ్వరరావుగార్లును ఘమాంగదళములో చేరిన వారమట! మేము ద్రోహులమట! కాంగ్రెసు ఆశయాలను, ఆదర్శాను అవతలబెట్టి టోకియో రేడియో చెప్పిన మాటలనే తిరిగి వల్లించుచున్నామట! ఆ అసత్యారోపణమును బలపరచుకొనుటకు గుంటూరునందు జరిగిన ఆంధ్రరాష్ట్ర జాతీయవిద్యార్థి మహాసభకు సరాకోల్సవము జరుపుచు నే నొసంగిన యుపన్యాసమున నేను చెప్పిన విషయములను తారుమారుచేసి ఒక కల్పన కథను ప్రచురించిరి.

## తారుమారు మాటలు

"సురాసురులాడను ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్‌వారు సంఘమాంగదళం అంటారని నేను మ్రేశవరినట్లు" యొకకల్పన చేయబడినది. నేను ట్లని యుండలేదు. నే చెప్పిన విషయమిది. "ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషను కమ్యూనిస్టులచే నడప బడుచున్నదనియును, వారివిధానము సదా కాంగ్రెసునకు దేశమునందుగల నాయకత్వమును దిగలాగొట్టుటయనియును, ఇందువలననే నేడు కాంగ్రెసు నెదుర్కొనుచున్న జోషీగారి మతమును వారవలంబించుచున్నారనియును. 1939 వ సం. ప్రథమ భాగమున కాంగ్రెసుచే బహిష్కరింపబడి కాంగ్రెసునుండి యావలకు వచ్చినట్టియు, ఫార్వర్డుబ్లాకును స్థాపించినట్టియు సుభాసుబోసును యీ తమ్మారెడ్డి సత్యనారాయణగారి ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘము 1939 వ సం॥ సెప్టెంబరు 1 వ తేదీని కాకినాడకు రావించి, కాకినాడలో జరిగిన తమరాష్ట్ర సభను సుభాసుబోసుచే ప్రారంభింపజేసిరనియు, దాని యుద్దేశ్యము సుభాసును బలపరచి కాంగ్రెసును దిగలాగుటయే" అని నేను సుమారు రెండు వేలమంది సభ్యులయెదుట యుపన్యసించిన విషయమును తారుమారుచేసి వ్రాయబూనుటకు సత్యనారాయణగారు చూపిన సాహసము మిక్కిలి మెచ్చదగి యున్నదని వ్రాయక తప్పదు. ఇదే మురా "కాంగ్రెస్ అధ్యక్షస్థానమలంకరించిన రోజులలో బోసును పొలిటికల్ దివాలా అని యూరనాడినారు. ఇంతలోనే యింతటి మార్పునకు కారణం యేమిటి? కాంగ్రెస్‌ను బలహీన పరచాలనే దురుద్దేశ్యమేగదా" అనిగూడా తెల్పాను.

## పాకిస్థాన్ అంటే

నా సహాయ కార్యదర్శి చెప్పిన విషయమును గూడ మార్పు జేసియే వారు వ్రాసినారు. "ముస్లిం లీగుతో కలవడం దేశాన్ని ముక్కలు చేయడమే"నని వేంకటేశ్వర్లుగారు అనినట్లు వ్రాయబడినది, ఆయన యిట్లనలేదు. పాకిస్థాన్ విషయము ప్రసంగించుచు, "పాకిస్థాన్ సూత్రమునంగీకరించుట దేశమును ముక్కలుజేయుట" అని చెప్పియుండిరి. ఇప్పటికిని అది మా అభిప్రాయము. ఆ విషయమును తారుమారుచేసి వ్రాసి మమ్ములను కాంగ్రెసునకు ప్రతికూలవాదులుగ నిరూపించుటకు ప్రయత్నము చేయబడినది. ముస్లింలీగు విషయమునగాని, పాకిస్థాన్ విషయమునగాని మాకును, కాంగ్రెసునకును యెట్టి భేదాభిప్రాయములులేదు. రాష్ట్ర ఫెడరేషన్‌వారు మాత్రము పాకిస్థాన్ సూత్రము నంగీకరించి కాంగ్రెసది మతమును యెదుర్కొనుచున్నారు.

## ప్రత్యర్థులంటే!

దూపాటి కోటేశ్వరరావు, మైనేని రామకోటయ్యగార్లనుగూర్చి వీరొనర్చిన యారోపణములు దుర్మార్గజనితములని వారి వ్రాతలుచెప్పకయే చెప్పుచున్నవి. వారియువురును నిష్కళంక జాతీయవాదులు. వీరు వ్రాసిన రీతిని వారెన్నడును మాట్లాడి యుండరని నానమ్మకము. తమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారికిని, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ వారికిని రామకోటయ్య కోటేశ్వరరావుగార్లపైగల క్రోధమునకు మేరలేదు. రాష్ట్రఫెడరేషనువారి దేశవిద్రోహచర్యలను బయల్పరచి విమర్శించుటలో వారియువురునుచేసిన ప్రచారము వీరికి కన్నెఱ్ఱగ నున్నది. కావున యెట్లయినను వారిని, మమ్ములను అధికారవర్గమువారి యాగ్రహమునకు గురిచేయవలయుననియే సత్యనారాయణగారి ప్రయత్నమైనట్లు స్పష్టపడుచున్నది.

## రణగర్జన నడుపుతున్నామట :

"మేమే మనరాష్ట్రములో "రణగర్జన" అనే పత్రికను నడుపుచున్నట్లున్ను, మొన్న ఆగష్టు తొమ్మిదికి విద్యార్థులు మూడు రోజులు సమ్మెచేయవలయునని కార్యక్రమ మిచ్చినట్లును, విద్యార్థులట్లు సమ్మెజేసినచో, విధ్వంసక చర్యలను చెప్పగొట్టాలని కాచుకొన్నట్లున్ను" కరపత్రమునందు మమ్ము గూర్చి వ్రాయబడినది. "మరియు రైలుపట్టాలు తీగలు తెగగొట్టమని కార్యక్రమమిచ్చినది ఆ పత్రికయేనట. మా ఆశలడియాసలైనవట. ఆ వారు విద్యార్థి ఫెడరేషనువారు కాంటినికొవాడి నాయకుల విడుదలకు పునాది యేర్పరచినారట."

మొదటి విషయము "రణగర్జన" యనుపత్రిక యెవ్వరిచో యెచట ప్రచురింపబడు చున్నది యోనాకుగాని, మా జాతీయ విద్యార్థి సంఘమునకు గాని తెలియదు. ఆ పత్రికను యెన్నడును చూచియుండలేదు. అందలి విషయములను చదివియుండలేదు. ఆగష్టు తొమ్మిదవ తేదీని మూడు రోజులు సమ్మెచేయవలయునను కార్యక్రమమును మేమెన్నడును యిచ్చియుండలేదు. వీరి వ్రాతలయందొక ఆధారము కూడ గలదు. ఆగష్టు 21, 22 వ తేదీలయందు నిర్మింపబడిన ఆంధ్రరాష్ట్ర జాతీయ విద్యార్థి సంఘము, ఆగష్టు తొమ్మిదవ తేదీనే యావదాంధ్ర విద్యార్థులకును కార్యక్రమమిచ్చినట్లు వ్రాసిన నీరివ్రాతలయందలి యసత్యమును లోకం గ్రహించజాలదని కాబోలు వీరి తలంపు! వారికి మాత్రము మాపైదుష్ప్రచారమొనర్చి మమ్ములను యధికారుల యాగ్రహమునకు గురిచేయవలయునని యున్నట్లు స్పష్టపడుచున్నది. వ్యక్తులమీదను, సంఘములమీదను అక్రమారోపణములచేసి, వారి నధికారవర్గమువారి దెబ్బకెక్కించి, వారి యనుగ్రహమును సంపాదింపబూనుట అధికారివర్గమువారిని మోసగించుటయేనని వారు గుర్తింపవలయును.

## మొసలి ప్రేమ

ఒక్క విషయమునకు మాత్రము నవ్వువచ్చుచున్నది వీరు నాయకుల విడుదలకు పునాది వేసిరట. వీరి కిరసనాయిలు అమ్మకము, రాగిరేకు అమ్మకము, రహస్య ద్రవ్యముంతో దేశారిష్టకర ప్రచారముచేయుట నాయకుల విడుదలకు పునాదులనియా వీరి యభిప్రాయము? కానిచో వీరు నాయకుల విడుదలకుచేసిన కృషియేమి? దేశ నాయకులను అధికారవర్గమువారు బందీ కృతులను జేసిన సందర్భమున కాకినాడ మొదలగు పట్టణములలో జాతీవాదులను విద్యార్థులు తమ అసమ్మతిని తెలుప బహిరంగసభలు జరుపవలెనని ప్రయత్నించి నప్పుడు ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ వారు, ఆ విషయమును ప్రతిఘటించుటయే గాక, అట్టి సభలు తప్పు మొనర్పవలయునని సూచించిన ప్రయత్నములువారికి నాయకులయందుగల మొసలి ప్రేమను వెల్లడింపక మానవు.

## కాంగ్రెస్ ద్వేషులే!

మేము "కాంగ్రెసు బురకాతో" చేయుచున్నది కాంగ్రెసు ప్రతికూల కార్యక్రమమో, వారు చేయుచున్నది కాంగ్రెసు ప్రతికూల కార్యక్రమమో ఆలోచించవలసినదిగా ప్రతివారిని కోరెదను. నిజమే! దాసభావమును వెల్లడించుచుండును 'కాంగ్రెసు బురకా' "కాంగ్రెసు ముసుగు" అనుపదములే, వారికి కాంగ్రెసునందును కాంగ్రెసునకు ప్రాణభూతమగు ఖద్దరు యుద్యమమునందును గల ద్వేషభావమును వెల్లడిచేయుచున్నది. కాంగ్రెసునకు వ్యతిరిక్తు లెవ్వరో యిదివరలోనే లోకము గ్రహించినది. ఇకముందుగూడ లోకము గుర్తింపగలదు. వేయేల! కాంగ్రెసునందు భక్తిగల ప్రతివ్యక్తికిని ఖద్దరు ధారణము కనీస ధర్మము. భక్తి పూర్వకముగ, నియమము తప్పకుండ ఖద్దరు ధరించుచున్న మేమా వేషధారులము? లేక అధికారివర్గం వారి యనుగ్రహ సంపాదనముకై యొక వేషము, జాతీయవాదులను మోసగించుటకు మరియొక వేషము స్వార్థప్రయోజనము నిమిత్తము మార్చుచుండెడి రాష్ట్ర ఫెడరేషనువారలా వేషధారులు? అను విషయమును లోకము నిర్ణయింపగలదు.

కాంగ్రెసు కార్యక్రమమును యెదుర్కొనుటయే వీరి ముఖ్యకార్యక్రమముగ స్పష్టపడుచున్నది. కాకినాడయందు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి యుపన్యాసమునకై యేర్పరుపబడిన సభను అల్లరి చేయవలయునని యుబ్బాటపడిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషనువారి కృషి కాంగ్రెసునందు వీరికి గల ద్వేషభావమునే వెల్లడించుచున్నది. ఇట్లే వీరికి కాంగ్రెసునందుగల ద్వేషమును చూప గలిగిన నిదర్శనము లనేకములు గలవు.

## జాతీయవిద్యార్థుల ఆశయాలు

వీరు మమ్ములనుగూర్చి వ్రాయుటలో యేవగిన ప్రయోగమును, నిరసన పదజాలమును యుపయోగించిరి. అదివారి హృదయ మాలిన్యమును వెల్లడి చేయునేగాని మాకేమియు గౌరవలోపమును తేజాలదు. మా విధానము, మా ఆశయములను యిక పావసారి చెప్పి ముగించెదను.

విద్యార్థులయొక్క పురోభివృద్ధియే మా ఆశయము. నేటి విద్యార్థి రేపటి పౌరుడు. కావున దేశభక్తిగల వారముగ సంస్కరింపబడుటయే మా అభిలాష. శాంతియుతములై, దౌర్జన్యరాహిత్యముతో బహిరంగములగు మార్గము లవలంబనీయములని మా విశ్వాసము. మహాత్ముని నాయకత్వమున దేశము దాస్యవిముక్తి నొందగలదని మా గాఢ నమ్మకము. పైవిధ్ధుల ననుసరించి మాకార్యక్రమము నిర్ణయింపనగును.

కావున యిప్పటికైనను, జాగ్రత్తగ బుద్ధి, జాలి నుపయోగించి మాకార్యక్రమమును రాష్ట్ర ఫెడరేషనువారు సవగాహన జేసికొనవలసినదనియును, మా పైవారొనర్చిన యసత్యపు ఆరోపణలను విరమించుకొని, దానిని బహిరంగముగ ప్రకటింపవలసినదనియును రాష్ట్ర ఫెడరేషను వారిని, సత్యనారాయణగారిని హెచ్చరించుచున్నాను. కరపత్రమునుగూర్చి వ్రాయవలసిన విషయము లింకను మిక్కుటముగ నున్నను వ్యాసము దీర్ఘమగుచున్నందున కారణమున ముగించితిని.

---

**గుంటూరు, కృష్ణాజిల్లాల జాతీయవిద్యార్థి, యువజన మహాసభల వార్తలు ?**

**కలెక్టర్ల నిషేధాజ్ఞల ఫలితం**

## చెడుగుడు పందెం.

కృష్ణాజిల్లా పెదముత్తేవి గ్రామంలో నేషనల్ యూత్ లీగు టీము, కాప్రమేడు టీములకున్ను యీ మధ్య చెడుగుడు పోటీపందెములు జరిగినాయి. కాప్రమేడు టీమువాళ్లు యెందరు యెంతటివిశిపాటం చూపినా, నేషనల్ యూత్ లీగ్ టీమే గెలిచింది.